# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ గురువారం, 16 - జనవరి - 2025 సంపుటి : 16 సంచిక : 164 పేజీలు 08 వెల : 6/-




## నీటి లెక్కలు తేల్చండి..

- రాష్ట్రానికి నీటి కేటాయింపులపై కేడబ్ల్యూడీటీ-2లో బలమైన వాదనలు చేయాలి
- సెక్షన్-3 పరిగణనలోకి తీసుకోవాలి
- గోదావరి-బనకచర్లపై అభ్యంతరాలతో కేంద్రం, ఏపీకి లేఖలు
- పోలవరం ముంపుపై అధ్యయనం : నీటి పారుదల శాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణకు అంతరాష్ట్ర నదీజలాల వివాద చట్టం (ఐఎస్ఆర్‌డబ్ల్యూడీఏ)-1956 సెక్షన్ 3 ప్రకారం నీటి కేటాయింపులు చేపట్టాలనే విషయంపై కష్ణాజలాల వివాదాల ట్రిబ్యునల్-ఐఐ (కేడబ్ల్యూ డీటీ-2) ఎదుట బలమైన వాదనలు వినిపించాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం(ఏపీఆర్ఏ)-2014లోని సెక్షన్ 89 ప్రకారం ప్రాజెక్టులవారీగా నీటి కేటాయింపులు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఏపీఆర్ఏ ప్రకారం ఏర్పాటైన అపెక్స్ కౌన్సిల్ సైతం సెక్షన్ 3 ఆధారంగా రెండు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు చేపట్టాలని సూచించిందని సీఎం గుర్తుచేశారు. కేడబ్ల్యూడీటీ-2 ప్రకారం తదుపరి విధివిధానాలపై (ఫర్‌దర్ టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్) ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించినా, అత్యున్నత న్యాయస్థానం ఎలాంటి స్టే ఇవ్వని విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాష్ట్ర నీటి పారుదల శాఖపై ముఖ్యమంత్రి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మంత్రులు డి శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,

మిగతా 7లో..

## 10 రోజుల్లో ముగియనున్న మున్సిపల్ పాలకవర్గ పదవీ కాలం

- జనవరి 27 నుండి అధికార దర్పం కోల్పోనున్న మున్సిపల్ కౌన్సిలర్లు
- ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల ప్రకటన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు?

టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి ఖాజ భాయ్




రాష్ట్రంలోని మున్సిపార్టీల పదవీకాలం పదవీకాలం జనవరి 26న ముగియనున్నది. మరుసటి రోజు నుండి మున్సిపాలి టీల స్టాండింగ్ కౌన్సిలర్లు మాజీ కౌన్సిలర్లుగా మిగిలిపోను న్నారు. అదేవిధంగా అధికార దర్పాన్ని కోల్పోనున్నారు. ఎస్సీ ఏబిసిడిల వర్గీకరణ, సమగ్ర కుటుంబ సర్వే అనంతరం తెలంగాణ ప్రభుత్వం ప్రకటించనున్న బీసీ రిజర్వేషన్ల గజిట్ పబ్లికేషన్ అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలకు తెలంగాణ ప్రభుత్వం పచ్చ జెండా ఊపే ఆస్కారం ఉందని రాజకీయ పరి శీలకు భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 129 మున్సిపాలి టీల పాలకవర్గాలు కొనసాగుతున్నాయి. ఈ మున్సిపాలిలలో ఐదు సంవత్సరాల పదవి కాలం ముగిసిన మున్సి పాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ అధికారుల ను నియమించనున్నది. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఏడు జోన్లుగా విభజించిన విషయం తెలిసిందే. అందులో బాస్రా, భద్రాద్రి, కాళేశ్వరం, రాజన్న, చార్మినార్, జోగు లాంబ, యాదాద్రి జోన్లుగా విభజించింది. ఈ మున్సిపాలిటీ లలో అతి పురాతనమైన మున్సిపాలిటీలుగా వరంగల్, భువనగిరి మున్సిపాలిటీలుగా అప్పటి ప్రభుత్వం గుర్తించింది. మున్సిపా లిటీలలో నియమించబడ్డ స్టాండింగ్ కౌన్సిల్ కౌన్సిలర్లు న్వయం పరిపాలన దిశగా పనులు చేపట్టేందుకు ప్రభుత్వం వాటి పరిదుల్లో కలిగివున్న వార్డు కౌన్సిలర్లను ప్రజలు అనుకుంటారు. అభివృద్ధి పనులు చేయని కౌన్సిలర్లకు ఆ వార్డు ప్రజలు ప్రశ్నించే విధంగా వారిలో రాజకీయ చైతన్యం కలిగించేందుకు స్థానిక స్వపరిపాలన కల్గిన మున్సిపాలిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆయా వార్డ్‌ల పరిధిల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలచే ఎన్నికైన కౌన్సిలర్లు వారి సమస్యలపై అవగాహన కలిగించు కొని పరిష్కరిస్తూ రాజకీయంగా అనుభవం సాధించి దిశగా ఏదిగిన వారు భవిష్యత్తులో సమర్ధవంతమైన రాజకీయ నాయ కులుగా అడుగులు వేస్తారని రాజకీయ పరిశీలకులు భావిస్తు న్నారు. గత ఐదు సంవత్సరాల క్రితం కలిగిన వార్డులకు జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కౌన్సిలర్లు ప్రజల ఆకాంక్షల మేరకు సమర్ధవంతంగా పనిచేసి సేవలను అందించి ఆదరణపొందినవారు, భవిష్యత్తులో మళ్లీ బరిలో దిగేందుకు దోహదపడతాయి. అంతేగాక పేదల ఆర్థిక అభి వృద్ధి కోసం కృషిచేసిన కౌన్సిలర్ల సమర్థతపై బెరుచీ ప్రజలు చేసుకుంటారో. మళ్లీ ఎన్నికలు జరిగితే వారే బరిలో దిగితే వారిభవిష్యత్తు రాజకీయాలకు శాసించే స్థాయిలో, వారి ని ప్రశ్నించే స్థాయిలో ఆయా వార్డుల ప్రజలు సిద్ధమవు తున్నా రు. వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన

మిగతా 7లో..

## అగ్రశేణి నౌకాదళంగా భారత్

- నౌకాదళానికి ఇది చిరస్మరణీయమైన రోజు
- 3 శక్తిమంతమైన అస్త్రాలు ఒకేసారి చేరాయి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- 2 యుద్ధనౌకలు, సబ్‌మెరైన్ జాతికి అంకితం
- నవీ ముంబైలో ఇస్కాన్ ఆలయం ప్రారంభం



ముంబై : ఒకేసారి శక్తిమంతమైన అస్త్రాలు మూడు చేరడంతో భారత నౌకాదళం మరింత సమున్నతమైంది. ముంబై నావల్ డాక్ యార్డ్ నుంచి భారత నౌకాదళ చరిత్రలో తొలిసారి ఓ డిస్ట్రాయర్, ఓ ఫ్రిగిట్, మరో జలాంతర్గామి భారత అమ్ములపొదిలోకి చేరాయి. యుద్ధనౌకలైన ఐఎన్ఎస్ సూరత్, ఐఎన్ఎస్ నీలగిరి, జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లను ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం జాతికి అంకితం చేశారు. భారత సముద్ర వారసత్వం, నౌకాదళ చరిత్ర, ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌కు ఇది చిరస్మరణీయమైన రోజు అని ఈ సందర్భంగా మోదీ అన్నారు. మూడు శక్తిమంతమైన అస్త్రాలు ఒకేసారి నౌకాదళంలో చేరడం చరిత్రలో ఇదే మొదటిసారని చెప్పారు. ఇవి స్వదేశంలో తయారు కావడం అత్యంత గర్వకారణమని కొనియాడారు. వీటి రాకతో ప్రపంచంలోనే ఓ అగ్రశ్రేణి నౌకాదళంగా భారత్ అవతరించిందని అభివర్ణించారు. అంతర్జాతీయ జలాల్లో రక్షణాత్మక చర్యలు చేపట్టడంలో భారత పాత్ర గణనీయంగా పెరిగిందని, మొత్తం హిందూ మహా సముద్ర ప్రాంతంలో తొలిగా స్పందించేది భారత్ అని, ఈ ప్రాంతంలో మన సైనికులు వందలాది మంది ప్రాణాలను కాపాడారని మోదీ తెలిపారు. కీలకమైన మారిటైమ్ శక్తిగా ఎదుగుతున్న భారత్.. జల సరిహద్దులు, స్వేచ్ఛాయుత సముద్రయానం, వ్యాపార మార్గాలను కాపాడటంలో ముఖ్యమైన పోషించాలని చెప్పారు.

### భారత్‌ది అభివృద్ధి వాదం..

భారత్‌ది విస్తరణ వాదం కాదని, అభివృద్ధి స్ఫూర్తితోనే మనదేశం పనిచేస్తుందని మోదీ స్పష్టం చేశారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భద్రత, సహకారం, అభివృద్ధికి భారత్ ఎప్పుడూ మద్దతుగా నిలుస్తుందన్నారు. భవిష్యత్‌లో ప్రపంచంలో కీలకమైన శక్తిగా ఎదిగేం దుకు విశాల దృక్పథంతో చేపడుతున్న చర్యలను కూడా మోదీ వివరించారు. సముద్రగర్భంలోని అత్యంత లోతులను శోధించే శక్తిని భారత్ పెంచుకుంటోందని, 6 వేల మీటర్ల లోతుల్లో కూడా అన్వేషణ కొనసాగించేందుకు లక్ష్యాన్ని నిర్దేశించామని వెల్లడించారు. నౌకాదళంలో 'మేడిన్ ఇండియా' శక్తిసామర్థ్యాలు శరవేగంగా పెరగడాన్ని గర్వకారణమన్న మోదీ.. దీనికి 2014 నుంచి రెండింతలైన నౌకాదళ శక్తి నిదర్శనమని చెప్పారు. ఇప్పటి వరకు 33 నౌకలు, ఏడు జలాంతర్గాములను ప్రవేశపెట్టడం జరిగిందని చెప్పారు. సముద్ర వ్యవహారాల్లో కూడా గ్లోబల్ లీడర్‌గా ఎదిగే బాటలో భారత్ ఉందని అన్నారు.

### ఇస్కాన్ ఆలయాన్ని ప్రారంభించిన మోదీ

ముంబై పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. నవీ ముంబైలోని ఖర్గార్‌లో నిర్మించిన ఇస్కాన్ ఆలయాన్ని బుధవారం ప్రారంభించారు. సేవా స్ఫూర్తిలోనే భారత ఆధ్యాత్మిక మూలాలు ఉన్నాయని ఈ సందర్భంగా మోదీ ఉద్ఘాటించారు. ప్రజా శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం దశాబ్దకాలానికి పైగా నిస్వార్థంగా పనిచేస్తోందని చెప్పారు. సేవా స్ఫూర్తి నిజమైన సామాజిక న్యాయానికి, లౌకికవాదానికి ఆలంబనగా నిలుస్తుందని మోదీ అభిప్రాయపడ్డారు. యువకుల్లో ఇస్కాన్ సేవాస్ఫూర్తిని నింపుతోందని కొనియాడారు.



## ఫార్ములా ఈ-రేస్ కేసులో కేటీఆర్ యూ టర్న్

- క్వాష్ పిటిషన్ వెనక్కి పిటిషన్ డిస్మిస్ చేసిన సుప్రీంకోర్టు
- హైకోర్టు ఆర్డర్‌లో జోక్యానికి నిరాకరణ

న్యూఢిల్లీ : ఫార్ములా ఈ-రేస్ అక్రమాలపై ఏసీబీ నమోదు చేసిన కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావుకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ వ్యవహారం లో ప్రస్తుత హైకోర్టు ఆర్డర్‌లో జోక్యం చేసుకునేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. ఈ పిటిషన్‌ను విత్ డ్రా చేసుకునేందుకూ కేటీఆర్‌కు స్వేచ్ఛ లేదని సర్వోన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఫార్ములా ఈ-రేస్‌లో ఏసీబీ ఎఫ్ఐఆర్ క్వాష్ చేయాలన్న కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ.. కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై బుధవారం జస్టిస్ బేలా త్రివేది , జస్టిస్ ప్రసన్న వరాలేలతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫు సీనియర్ అడ్వొకేట్ ఆర్యమ సుందరం, సిద్ధార్థ దవే, ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేట్ ముకుల్ రోహిత్గి వాదనలు వినిపించారు. తొలుత ఆర్యమ సుందరం వాదనలు వినిపిస్తూ ప్రభుత్వం మారగానే కుట్ర, రాజకీయ కక్ష సాధింపులో భాగంగా కేటీఆర్ పై కేసులు పెట్టారని ఆరోపించారు. ఈ డబ్బు ట్రాన్స్‌ఫర్‌లో కేటీఆర్ ఏ విధంగా లబ్ది పొందలేదని, ఆయన ఒక్క రూపాయి తీసుకున్నట్టు ఎవరు చెప్పడం లేదని అన్నారు.

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
16-01-2025


## శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయ వార్షికోత్సవం...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని ద్వారక నగర్ లో శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలు బుధ వారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుండి భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసి పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు మనోజ్ వేద మంత్రోచ్చారణాల మధ్య అర్చనలు, అభిషేకాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం గురు దేవుల చిత్రపటాలతో పట్టణంలోని పుర వీధుల గూండా ఊరేగింపు నిర్వహించారు. భక్తుల భజనలు,కీర్తనాలతో సాయి సచ్చరిత్ర పారాయణ చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ రావు కులకర్ణి, మురళి, సాయిలు, వినోద్ పట్వారీ, రామరాజు, సింధి విజయ్ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు ఏర్పాటును సిపిఐ ఎమ్మెల్యే న్యూ డెమోక్రసీ స్వాగతిస్తోంది

### జిల్లాకు పసుపు బోర్డు రైతుల పోరాట విజయమే
### సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేయడాన్ని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ స్వాగతిస్తున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. జిల్లాలో రైతాంగం సుదీర్ఘ పోరాటాల ఫలితంగా పసుపు బోర్డు రావడం జరిగిందని, ఇది రైతు,ప్రజా పోరాటాల ఫలితమేనని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. మంగళవారం న్యూడెమోక్రసీ జిల్లా కార్యాలయం ఎన్.ఆర్. భవన్ లో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూరు భూమయ్యతో కలిసి ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో పాపయ్య మాట్లాడుతూ పసుపు బోర్డు రావడం వల్ల కొత్త కొత్త వంగడాలు, కొత్త పరిశోధనలు చేయడానికి ఉపయోగపడుతుంది అన్నారు.వీటితో పాటు పసుపు పండించిన రైతుకు గిట్టు బాటు ధర, పెట్టుబడికి తగ్గ ప్రతిఫలం రైతుకు దక్కినప్పుడే ఈ బోర్డు ఏర్పాటు సార్థకం అవుతుంది అన్నారు. వ్యవసాయ రంగా భివృద్ధికి పంటల గిట్టుబాటు ధరలకై ఎమ్మెస్పీ మద్దతు ధరల చట్టనికై పోరాడుతున్న పంజాబ్ రైతు జగదీష్ సింగ్ ఆరోగ్య పరిస్థితి రోజు రోజుకు దిగజారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముందుగా ఆ రైతులతో చర్చలు జరిపి దీక్ష విరమణ చేసి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు బోర్డుతో పాటు ఈ జిల్లాలో రెండు చక్కర ఫ్యాక్టరీలను తెరిపించే దాంట్లో కేంద్ర ప్రభుత్వ సహకారం బాధ్యత ఉందని ఎన్నికల్లో చెప్పిన నిజామాబాద్ ఎం.పీ రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి తెరిపించడానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏదో మొక్కుబడిగా చెరుకు రైతుల అవగాహన సదస్సులు జరిపి వారి హామీ నుంచి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వారన్నారు. రైతులు చెరుకు పెడతారా అంటూ మాట్లాడుతున్నారు ముందుగా ప్రభుత్వం చెరుకు ఫ్యాక్టరీలను తెరిపిస్తామని దానికి సంబంధించిన కార్యాచరణను ప్రకటించి తగిన నిధులు కేటాయించి, చెరుకు విత్తనాన్ని ఇస్తామని రైతుల వద్దకు రావాలన్నారు. చక్కెర ఫ్యాక్టరీ తెరిపించి ప్రభుత్వమే దాన్ని బెల్లం కేంద్రంగా మార్చి నడపాలని పాపయ్య డిమాండ్ చేశారు. దేశంలో బెల్లానికి మంచి డిమాండ్ ఉన్నందున 18% జి.ఎస్టి కూడా ఉన్ననందున రైతులకు మంచి లాభదాయకంగా ఉంటుందని వారు అన్నారు. ఈ ప్రాంతంలో నాలుగు శాసనసభ నియోజకవర్గాలలోని 70 గ్రామాలలో మూడు వేల ఎకరాలలో చెరుకు పండించేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా వెంటనే చెక్కర ఫ్యాక్టరీలు తెరిపించి నడిపించాలని వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పుల భూమయ్య, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నీలం సాయిబాబా, నాయకులు ఎం. శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టియు విలీన సభను జయప్రదం చేయాలి

### యూనియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు మోహన్ పిలుపు
### గంజి మార్కెట్లో సభ పోస్టర్ల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విప్లవ కార్మిక సంఘాల ఐక్యం సమరశీల పోరాటాలకు ఊతం కానుందని తెలంగాణ ప్రగతిశీల హెూల్ సేల్ కూరగాయల హమాలి, మిల్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ (ఐఎఫ్టియు) అనుబంధ సంస్థ. తెలంగాణ ప్రగతిశీల హెూల్ సేల్ కూరగాయల హమాలి, మిల్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఎం. మోహన్ అన్నారు. ఈనెల 18న కొత్తగూడెం క్లబ్ లో జరుగు ఐ ఎఫ్ టీ యు విలీన సభను జయప్రదం చేయాలని కోరుతూ నిజామాబాద్ నగరంలో హెూల్సేల్ కూరగాయల మార్కెట్ శ్రద్ధానంద్ గంజిలో తెలంగాణ ప్రగతిశీల హమాలీ, మిల్ వర్కర్స్ యూనియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న తీవ్ర సవాళ్లు కార్మిక వర్గాన్ని తమ మౌలిక సమస్యలపై సమరశీల పోరాటాలని నీరు కారుస్తూ సంస్కరణ వాదం, ఆర్థికవాద పోరాటాలకే పరిమితం చేసిందని, అందుకు ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గం ఐక్యం కావాల్సిన అవసరం ఉందని, అందులో భాగంగానే దేశంలోని ఐ ఎఫ్ టీ యు లు విలీనం అవుతున్నాయని, బలమైన విప్లవ కార్మిక సంఘంగా నిర్మించబోతున్నామని వారన్నారు. దేశంలో ఫాసిజం ప్రమాదం పెరుగుతుంది ఆర్ఎస్ఎస్ మార్గ నిర్దేశంలో దళారి వర్గం కేంద్రమైన బిజెపి ప్రభుత్వం కార్మిక వర్గాన్ని మొత్తం 44 లేబర్ కోడ్ లను రద్దుచేసి నాలుగు లేబర్ కోడులుగా చేసి కార్మిక హక్కులను కాల కాలరాస్తుందని అందులో భాగంగానే యూనియన్ల రద్దు కై కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వారు అన్నారు. ఒక గుర్తింపు సంఘమే యూనియన్ గా ఈ ప్రభుత్వాలు గుర్తించే విధంగా చట్టాలను తయారు చేస్తున్నారని వారన్నారు. మరొకవైపు ప్రశ్నించే సంఘాలను, హక్కులకై కలబడే నాయకులను నిర్బంధిస్తుందని అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు కార్మిక వర్గం బలోపేతం కావలసిన అవసరం ఉందని అందులో భాగంగానే ఈ దేశంలో విప్లవ కార్మిక సంఘాలు ఐక్యమవుతున్నాయి.ఈ సందర్భంగా కొత్తగూడెంలో 18న జరిగే భారీ ర్యాలీ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి కార్మికులు గంగాధర్, రాజు, అంజయ్య, మల్లేష్, సోను, ఇర్ఫాన్ హైమద్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన బోధన్ ఎమ్మెల్యే

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర నూతన క్యాలెండర్‌ను బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈమేరకు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వగృహంలో ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ క్రమంలో ఎమ్మెల్యే ముదిరాజ్ సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.ముదిరాజ్ సంఘం అభివృద్ధికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న, ప్రధాన కార్యదర్శి జనార్ధన్,కార్యదర్శి సున్నపు అశోక్, ముదిరాజ్ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, యాసాడ రాజ్ కుమార్,మనోజ్ కుమార్,గుండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పసుపు బోర్డు సాధించడం పై వినూత్నంగా ధన్యవాదాలు తెలిపిన యువతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ కు పసుపు బోర్డును సాధించడం పట్ల ఎంపీ అర్వింద్ కు ఓ యువతి వినూత్నంగా ధన్యవాదాలు తెలిపింది. నిజామాబాద్ నగరంలోని బోర్గాం (పి) కి చెందిన ఫోటోగ్రాఫర్ మల్లేష్ కుమార్తె చిన్నకరి భవాని కోట గల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతోంది. పసుపు బోర్డును నిజామాబాద్ కు మంజూరు చేయించుకోవడమే కాకుండా జిల్లాకు చెందిన రైతు పల్లె గంగారెడ్డిని జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గా నియమించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ స్థానిక భాజపా నాయకుడు యాదాల నరేష్ ఇంట్లో ధన్యవాదాలు తెలిపేలా ముగ్గు వేసింది. ముగ్గులో మోడీ, అరవింద్, కమలం పువ్వు చిత్రాలు గీసి వీరిద్దరిని ఇందూరు ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొంది. తనకు ఇప్పటివరకు ఓటు హక్కు రాలేదని, కానీ తాను వేసే మొదటి నుంచి జీవితాంతం వేసే చివరి వరకు ఎవరికి వేయాలో నిశ్చయించుకున్నానని తెలిపింది. కాగా సోషల్ మీడియా ద్వారా ఈ చిత్రాన్ని చూసిన ఎంపి అర్వింద్ యువత వేసిన ముగ్గు తనని మంత్రముగ్ధుల్ని చేసిందని, తమ పట్ల యువతికి ఉన్న అభిమానానికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎంపీ ఈటల, కార్పొరేషన్ చైర్మన్



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల ముదిరాజ్ సంఘం నూతన క్యాలెండర్ ను మల్కాజిగిరి లోక్ సభ సభ్యుడు ఈటల రాజేందర్ ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని ఎంపీ ఈటల స్వగృహంలో ఎడపల్లి ముదిరాజ్ సంఘం నాయకులు కలిసి సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎడపల్లి ముదిరాజ్ సంఘ క్యాలెండర్ ను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.ముదిరాజ్ సంఘ సమస్యలను పరిష్కరిస్తానని, సంఘ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎడపల్లి ముదిరాజ్ సంఘ నాయకులు ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొర్ర జ్ఞానేశ్వర్ మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొర్ర జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్పొరేషన్ సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సున్నపు ఒడ్డెన్న, ప్రధాన కార్యదర్శి జనార్ధన్,కార్యదర్శి సున్నపు అశోక్,ముదిరాజ్ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, యాసాడ రాజ్ కుమార్, మనోజ్ కుమార్, గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జెసిఐ అలుమ్ని క్లబ్, ఇందూరు ఆద్వర్యంలో సంక్రాంతి సంబరాలు



టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాదు నగరంలోని ఇంద్రాపూర్‌లో జెసిఐ అలుమ్ని క్లబ్, జె సి ఐ ఇందూరు ఆద్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు గాలిపటాలు, మిఠాయిలు పంపిణీ చేశారు.మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జేఏసి ఉపాధ్యక్షుడు జిల్కర్ విజయానంద్, జేసిఐ ఇందూర్ అధ్యక్షురాలు పెందోటి గౌతమి, కార్యదర్శి కె. జైపాల్, జోన్ ఆఫీసర్ నయన్, ప్రోగ్రామ్ చైర్మెన్ కోడూరు శ్రీనివాస్, పూర్వాద్యక్షులు వీరబ్రహ్మం, పి. చంద్రశేఖర్,గంగాదాస్, లావణ్య, మనోజ్, సభ్యులు నాగేందర్, నాగరాజు, నిపున్, స్వరూప్ పాల్గొన్నారు.

# పాత నేరస్తుడు అరెస్ట్.. 9 ద్విచక్ర వాహనాలు రికవరీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ద్విచక్ర వాహనాలు దొంగిలించిన పాత నేరస్తుని పోలీసులు మళ్లీ పట్టుకున్నారు. పోలీసుల తనిఖీల్లో భాగంగా అతని నుంచి తొమ్మిది ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నారు. దొంగతనాలు చేసి జైలుకి వెళ్లి వచ్చినా తన ప్రవర్తన మార్చుకోకుండా మళ్ళీ హైదరాబాద్, నవీపేట్,బోధన్,మోటార్ సైకిల్స్ దొంగతనాలు చేస్తున్న 25 ఏళ్ల వయసులో ఉన్న షేక్ ఆదిల్ నిజామాబాద్ నగరంలోని శాంతినగర్ లో ఉంటూ ప్లంబర్ వృత్తి చేస్తుంటారు. పోలీసుల తనిఖీల్లో భాగంగా నిజామాబాదు 1 టౌన్ పోలీస్ లు అదుపులోకి తీసుకొని విచారించగా తను చేసిన దొంగతనాలు ఒప్పుకొని తాను దొంగిలించిన మోటార్ సైకిల్స్ ని చూపించగా అందులో మొత్తం 9 బైక్ లను రికవరీ చేసి నేరస్తున్ని కోర్ట్ లో ప్రవేశపెట్టారు.

# పసుపు ఏర్పాటును స్వాగతిస్తున్నాం

### సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జిల్లా పసుపు రైతుల చిరకాల కోరిక పసుపు బోర్డు ఏర్పాటు కొరకు అనేక దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వారికి కేంద్ర ప్రభుత్వం జిల్లాలో పసుపు బోర్డును ఏర్పాటు చేయటానికి నిర్ణయించటాన్ని సిపిఎం పార్టీ స్వాగతిస్తున్నదని సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు అన్నారు. అందుకు జిల్లా రైతాంగం తరపున కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేస్తున్నానన్నారు. ప్రధానంగా బోర్డును ఏర్పాటు చేయటంతో పాటు దానికి కావలసిన వసతులను సౌకర్యాలను వెంటనే సమకూర్చాలని జిల్లాలో పసుపు శుద్ధి కర్మాగారాలను ఏర్పాటు చేయటంతో పాటు ఎగు మతులకు దిగుమతులకు వీలైనంత సౌకర్యాలను రైతులకు తగిన గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, అప్పుడే రైతాంగానికి న్యాయం జరుగుతుందని తెలియజేస్తున్నాం అన్నారు.పసుపు బోర్డు ఏర్పాటు మూలంగా దళారుల చేతిలో మోసపోకుండా గిట్టుబాటు ధర సాధించే విధంగా ఇంత ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉందని ఆయన కోరారు.

### ఆరు గ్యారంటీలు అమలు చేయాలని..

# మహిళలు ముగ్గులతో వినూత్న నిరసన

టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్




కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని సంక్రాంతి పండగ సందర్భంగా కొందరు మహిళలు ఇంటి ముందర ముగ్గులు వేసి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ గోవిందా.రేవంత్ రెడ్డి గోవింద.. రైతు భరోసా, తులం బంగారం,4 వేల పెన్షన్, మహా లక్ష్మి 2500,రుణమాఫీ, ఆరు గ్యారంటీలు గోవింద. కాంగ్రెస్ పార్టీ గోవిందా అంటూ ముగ్గులు వేసి నిరసన వ్యక్తం చేశారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క మహిళ పండుగను సంతోషంగా జరుపు కుంటాలేమని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

# పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ దాడులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



పేకాట స్థావరాలపై టాస్క్ ఫోర్స్ బృందాలు దాడులు నిర్వహించాయి. నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ సింధు శర్మ ఆదేశాల మేరకు సిసిఎస్ ఎసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో సీఐ అంజయ్య టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఆర్మూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంకాపూర్ గ్రామంలో గల కోళ్ల ఫామ్ లో 9 మంది పేకాట రాయుళ్లు, 9 సెల్ ఫోన్స్, రూ.22,750/-ల నగదును పట్టుకున్నారు.తదుపరి చర్య నిమిత్తం ఎస్ హెచ్ ఓ ఆర్మూర్ సీఐ కి అప్పగించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
16-01-2025


# మేమిచ్చిన వాగ్దానం నెరవేర్చాం..ఎన్ఎస్ఎఫ్ వాగ్దానం మీరూ నెరవేర్చండి

### బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్....

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎన్నికలముందు జిల్లాకు పసుపు బోర్డు తీసుకొస్తామనే వాగ్దానాన్ని బిజెపి నెరవేర్చిందని,అదే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్ఎస్ఎఫ్ పునః ప్రారంభం వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు నెరవేర్చాలని బిజెపి పార్టీ బోధన్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీధర్, బిజెపిపార్టీ ఎడపల్లి మండల అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ లు డిమాండ్ చేశారు.ఎంపీ అరవింద్ మాట నిబెట్టుకొని జిల్లాకు పసుపుబోర్డు సాదించి పెట్టారని, ఇదే విదంగా గత అసెంబ్లీ ఎన్నికలలో బోధన్ నిజాంషుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తామని చెరకు రైతులకు మాటిచ్చిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతుల కిచ్చిన మాట నిలబెట్టు కోవాలని వారన్నారు.బుధవారం ఎడపల్లి మండలంలోని జానకంపేట్ గ్రామంలో బిజేపి మండల అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ ఆధ్వర్యంలో మండల బిజెపి శ్రేణులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా అసెంబ్లీ కన్వీనర్ శ్రీదర్ మాట్లాడుతూ.పసుపు బోర్డు నిజామాబాద్ కు కేటాయించడానికి ఎంపి అరవింద్ ఎన్నో ప్రయత్నాలు చేసి జిల్లాకు పసుపు బోర్డు సాధించారని అన్నారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ జిల్లాలోని చెరుకు రైతుల కిచ్చిన హామీని



ప్రభుత్వ నెరవేర్చాలని అన్నారు. రైతులకు మాయ మాటలు చెప్పి కాలం వెల్లదీయకుండా చిత్తశుద్ధితో చెరకు ఫ్యాక్టరీ ప్రారంభానికి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు.ఎన్ఎస్ఎఫ్ ప్యాక్టరీ పునః ప్రారంభం అంశం రాష్ట్ర ప్రభుత్వంతో కానిపక్షంలో చెరకు ప్యాక్టరీ తిరిగి ప్రారంభించేలా ఎంపి అరవింద్ చిత్తశుద్ధితో ఉన్నారని..ఈ బాధ్యతను ప్రభుత్వం ఎంపీ అరవిండ్‌కు అప్పగిస్తే త్వరితగతిన ప్యాక్టరీ ప్రారంభ మయ్యే అవకాశం వుందని అన్నారు. అనంతరం బిజేపి మండల శాఖ అధ్యక్షులు కోల ఇంద్రకరణ్ మాట్లడుతూ. ప్రదాని నరేంద్ర మోడీ, ఎంపి అరవింద్ మాటిస్తే వెనకడుగు వేయని వ్యక్తులని,అందుకే పసుపు బోర్డు కల నెరవేరిందని అన్నారు. బిజేపి పార్టీ సాధ్యాసాధ్యాలను బేరీజు వేసి మాటిస్తుందని,మాటిస్తే దానిని నెరవేరినట్టేనని ఆయన అన్నారు.మాటిస్తే మడమ తిప్పని పార్టీ బిజేపి అని ప్రజలు గుర్తుంచు కోవాలని అన్నారు.అంతేకాకుండా పసుపు బోర్డు



ప్రకటనతో పాటు జిల్లాకు చెందిన వ్యక్తికే పసుపు బోర్డు చైర్మన్ పదవి ఇవ్వడం హర్షించదగ్గ విషయమని అన్నారు.ఇకపై బోధన్ నియోజకవర్గంలో పరిష్కారం కాని సమస్యలను ఎంపీ అరవింద్ దృష్టికి తీసుకువెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.అలాగే బిజేపి నాయకులు కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ.సంక్రాంతి కానుకగా జిల్లాకు పసుపు బోర్డుతో పాటు పసుపుబోర్డు చైర్మన్ పదవిని కూడా ఇచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, ఎంపి అరవింద్ కు బోధన్ నియోజకవర్గం రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శిలు చిక్కెల సృజన్,గెంటే శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మందసంజీవ్, ఓబిసి మోర్చా చిలుక ప్రవీణ్, పార్టీ నాయకులు సంజీవ్, మదన్,రాము,హరీష్,అజయ్,రాధకిషన్, సుమన పాల్గొన్నారు.

# బాన్సువాడ అయ్యప్ప నిత్య అన్నదానం ట్రస్ట్‌కు విరాళం అందజేసిన



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:
మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా నెయ్యాభిషేకం చేసుకోవడానికి వచ్చిన బోధన్ పాదయాత్ర గురు స్వాములుహోవిట్టల్ గురుస్వామి పాదయాత్ర , తహసిల్దార్ బోధన్ . నారాయణ పాదయాత్ర గురు స్వామి, చేగుంట తహసిల్దార్ . అయ్యప్పనిత్య అన్నదాన ట్రస్ట్ కు తల ఒక్కరు 51 వేల రూపాయల విరాళం అందజేశారు. అదేవిధంగా బాన్సువాడ శ్రీ సాయి మెడికల్‌హోయజమాని మండలపూజకుపంచామృతాభిషేకం దాత అయిన అమరేందర్ రెడ్డి స్వామి వారు కూడా నిత్య అన్నదానం ట్రస్టుకు 1.00.116 ఒక్క లక్ష ఒక116 రూపాయలను విరాళంగా అందజేశారు. బాన్సువాడ అయ్యప్ప ఆలయంలో నిత్య అన్నదానం కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని దాతలు కొనియాడారు.. నిత్య అన్నదానం ట్రస్ట్ కు విరాళాలు అందజేసిన దాతలకు అయ్యప్ప కృపా కటాక్షాలు ఉండాలని బెజగం శంకర్ గుప్తా గురుస్వామి, పాదయాత్ర గురుస్వామి వినయ్ గురుస్వామి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప దీక్ష గురుస్వాములు బె జూ గం మాణిక్యం గుప్తా, కంకణాల అరవింద్ కుమార్ గుప్తా, తోపాటు సాయి గౌడ్, తదితరులు, పాల్గొన్నారు.

# జాతీయ పసుపు బోర్డు చైర్మన్ గంగారెడ్డిని, ఎమ్మెల్యేలను సన్మానించిన

### ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమస్యలు పరిష్కరించాలని సెక్రటరీ హేమలతకు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి





జాతీయ పసుపు బోర్డు చైర్మన్‌గా ఎన్నుకోబడిన పల్లె గంగారెడ్డిని చాంబర్ ఆఫ్ కామర్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ సభ్యులు తమ అధ్యక్షుడు రావులపల్లి జగదీశ్వర్ రావు ఆధ్వర్యంలో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవ సమాహారంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా నూతనంగా ఎన్నుకోబడిన జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డితో పాటు నిజామాబాదు అర్బన్ నియోజకవర్గ శాసన సభ్యుడు దనపాల్ సూర్యనారాయణ, ఆర్మూర్ శాసనసభ్యుడు పైడి రాకేష్ రెడ్డిని ఘనంగా సన్మానించి అభినందించారు. అదే విధంగా జాతీయ పసుపు బోర్డు సెక్రెటరీ హేమలతను కలిసి నిజామాబాదు వర్తకుల సమస్యలు, ఇండస్ట్రియల్ కారిడార్ అవసరాన్ని ఆమెకు వివరించారు. ఆమె సానుకూలంగా స్పందించారు. నిజామాబాదు పరిశ్రమల అభివృద్ధికి కృషి చేస్తానానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రావులపల్లి జగదీశ్వర్ రావు, కార్యదర్శి కమల్ ఇనాని, సభ్యులు శ్రీనివాస్ రావు, మాస్టర్ శంకర్, రమేష్ గుప్తా, దర్శన్ సింగ్ సోఖీ పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పోలీస్ కమిషనరేట్ ఆఫీస్ నిజామాబాదులో డిసిపి బసవ రెడ్డి చేతుల మీదుగా శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ సేవా సమితి వారు 2025 సంవత్సర నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బసవ రెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ చక్కటి సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. శివాజీ సేవ సమితి లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.గత పది సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో చత్రపతి శివాజీ మహారాజ్ సేవాసమితి ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాల్ని నిర్వహించడంతో పాటు స్వాభిమానం, దేశభక్తి, మొదలైన అంశాలపై ప్రజల్ని జాగృతం చేస్తున్నామని, అనేక గ్రామాలలో శివాజీ మహారాజ్ విగ్రహాలు ఏర్పాటుకు సహకరిస్తూ వేసవికాలంలో చలి వేంద్రాలు ఏర్పాటు చేయడం, వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు, రవి కుమార్, దిగంబర్, నరేందర్ బండారి, విజయ్ కుమార్, ప్రవీణ్ కుమార్, అనిల్, ఆదిత్య, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలి

### జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందించాలన్నారు జిల్లా కలెక్టర్ బుధవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని ప్రత్యేక అధికారులు ఎంపీడీవోలు, తహసిల్దార్లు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్స్, సంబంధిత అధికారులతో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, తదితర అంశాలపై అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కే. వీర బ్రహ్మాచారి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడానికి జిల్లా యంత్రాంగం, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, మండల ప్రజా



పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ విస్తరణ అధికారులు, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం అందే విధంగా కృషి చేస్తూ విధులు నిర్వహించాలని సూచించారు,అందుకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు,ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఇప్పటికే క్షేత్రస్థాయిలో ప్రత్యేక బృందాల చేత సర్వే నిర్వహించడం జరిగిందన్నారు, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నూతన రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని అందుకోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కలిపి ఒక బృందంగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు,ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ గణేష్, కృష్ణవేణి, డిసిఓ వెంకటేశ్వర్లు, జడ్పి సీఈవో పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సిపిఓ సుబ్బారావు,బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహస్వామి, డి ఎ వో విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిపిఓ హరిప్రసాద్, గ్రౌండ్ వాటర్ డి డి సురేష్, డి హెచ్ ఓ మరియన్న, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్,అన్ని శాఖల జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# వర్ని మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించిన

### బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
బడాపహాడ్ ఉర్సు సందర్శనార్థం బాన్స్వాడ నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్ పార్టీపై అసత్య ప్రచారాలు అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మాజీ శాసనసభ్యులుబాన్సువాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి నాయకత్వంలో వర్ని మండల కేంద్రంలో విలేకరుల సమావేశ నిర్వహించి తీవ్రంగా ఖండించిన మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖబర్దార్ కవితమ్మ అంటూ హెచ్చరించడం జరిగింది.

# ఎమ్మెల్యే గడ్డం వివేక్‌ను కలిసిన మాల సంఘం నాయకుడు అయ్యల సంతోష్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
మాల సంఘం తెలంగాణ వ్యవస్థపాక అధ్యక్షులు అయ్యాల సంతోష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే ,మాజీ ఎంపీ డాక్టర్ గడ్డం వివేక్ మాట్లాడుతూ మాల సంఘాలను బలోపేతం చేయాలనీ,తనవంతుసహాయాసహకారాలు అందిస్తానని అన్నారు. మాల సంఘాల కమిటీలుత్వరలో పూర్తి చేసి ఫిబ్రవరి లోముఖ్యమైన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో, దయానంద్,సర్వయ్య,చెరుకు సుధాకర్,మందాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోట దుర్గమ్మ ఆలయంలో సామూహిక కుంకుమార్చన మహొత్సవం...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:





బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని కోటగల్లి ప్రాంతంలో కొలువుదీరిన శ్రీ కోట దుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చన మహొత్సవంతో పాటు మధ్యాహ్నం భక్తులకు మెరుగు లావణ్య సతీష్ వారి ఆర్థిక సౌజన్యంతో అన్న ప్రసాద వితరణ మహొత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శివమాల ధరించిన స్వాములకు సైతం బి క్షను ఏర్పాటు చేశారు. అమ్మవారిని అందంగా ముస్తాబు చేసి ధూప, దీప, నైవేద్యాలు, సమర్పించి, హారతులు ఇచ్చారు. అన్న ప్రసాద వితరణ దాతకు ఆలయ కమిటీ ప్రతినిధులు పూలమాల, జ్ఞాపిక, శాలువాతో ఘనంగా సత్కరించారు. వారి కుటుంబ సభ్యులందరికీ విశ్వపాలని జగన్మాత కరుణ, కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కోట దుర్గమ్మ ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు పత్తి శ్రీకాంత్, అధ్యక్షుడు ఉప్పరి లింగం తో పాటు ప్రతినిధులు కోటగిరి రవి, శ్రీనివాస్ తో పాటు కాలనీవాసులు, మహిళలు, అమ్మవారి భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# బోర్లంలో బారాస సంక్రాంతి సంబరాలు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:
బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సంక్రాంతి పండుగ సందర్భంగాస్వీట్లుపంచుకున్నారుఅనంతరం కైట్ ఫెస్టివల్ ని ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గ ప్రజలందరికీ బిఆర్ఎస్ పార్టీ తరఫున సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

# రైతు భరోసా పథకం అర్హుల ఎంపికపై సమీక్ష

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వేలు చేపట్టి అర్హులైన రైతు భరోసా లబ్ధిదారులను గుర్తించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం బాన్సువాడ ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా సర్వే నిర్వహించి నిజమైన అర్హులను గుర్తించి రైతు భరోసా అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా పథకం అమలుపై దిశా, నిర్దేశం, చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు, ఎం ఏ ఓ, ఎమ్మారై, ఏ ఆర్ ఐ, జూనియర్ అసిస్టెంట్లు, ఏఈవోలు, డి ఐ ఓ ఎస్, సర్వేయర్స్ ,తదితరులు, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
16-01-2025
4

# బాన్సువాడలో బై ఎలక్షన్లు రాబోతున్నాయా?

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం లో బై ఎలక్షన్లు రాబోతున్నాయా అంటే అవునా అనే విమర్శలు భారీగా వినిపిస్తున్నాయి. ప్రస్తుత ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తనకుమారుడు భాస్కర్ రెడ్డికి ఎమ్మెల్యే చేయాలని నెపంతోనే రాజీనామా చేసి, ఉప ఎన్నికల కు స్వాగతం పలకనున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. గతం లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన ఏనుగు రవీందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ పదవి ఇస్తున్నట్టు ప్రచారం జోరుగా వినిపిస్తుంది. ఏనుగు రవీందర్ రెడ్డి వర్సెస్ పోచారం శ్రీనివాస్ రెడ్డిల వర్గ విభేదాలు అంతే కాకుండా పోచారం శ్రీనివాస్ రెడ్డి వైపు కాసు ల బాలరాజు చేరడంతో వర్గ విభేదాలు బాగానే జరుగుతు న్నాయని కార్యకర్తలు వర్గ విభేదాలు పట్ల అసంతృప్తిగా ఉ న్నప్పటికీ ఎటువైపు పని చేయాలో అర్థం కాని పరిస్థితిలో ఎటు పని చేస్తే ఏమవుతుందో అన్న భయం కూడా మనసులో ఉ న్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. వర్గ విభేదాలు వల్ల అధికా రులు కూడా చాలామంది బలి అవుతున్నట్టు విమర్శలు వినిపి స్తున్నాయి. ఎవరి ఆధిపత్య పోరువారు నిలబెట్టుకోవడం కోసం ఓవైపు ఏనుగు రవీందర్ రెడ్డి మరోవైపు పోచారం శ్రీనివాస్ రెడ్డి కాసుల బాలరాజు తహతపడుతున్నట్టు విమర్శలు వినిపిస్తు న్నాయి. ఏది ఏమైనా కార్యకర్తలు సామాన్య జనం అదేవిధంగా అధికారులు కూడా ఈ వర్గ విభేదాలకారణంగా అనేక ఇబ్బందుల పాలు గురి కావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి అని టాక్ భారీగా ప్రచారం జరుగుతుంది. స్పీకర్ గా పని చేసిన వారుగెలవబోరని ఒక టాకును చెరిపివేసి పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన కుమారులు మాత్రం ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టించారు అనేది చర్చ. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వర్గ విభేదాలు కాసుల బాలరాజు క్రిమిసంహారక మందు తాగడం అదేవిధంగా ఏనుగు రవీందర్ రెడ్డి కిలేటుగా టికెట్ ఇవ్వడం, మరోవైపు బిజెపి నుంచి ఎండల లక్ష్మీనారా యణ నిలబడడం ఆయన వర్గానికి చెందిన వారు భారీగా ఓట్లు వేయడం గడిచిన ఎన్నికల్లో బిజెపికి రెండువేలకే సరిపెట్టుకున్న ఓట్లు ఈసారి 25వేలకు పైగా రావడం, ఇవన్నీ కలిసి రావడంతో పోచారం శ్రీనివాస్ రెడ్డి మళ్ళీ ఎమ్మెల్యేగా గెలవడం పోచారం శ్రీనివాస్ రెడ్డికి భారీగా కలిసి వచ్చిందని టాక్ జరిగింది. తన కుమారుడు భాస్కర్ రెడ్డి నీ కచ్చితంగా ఎమ్మెల్యే చేయాలని ఒక సంకల్పంతో రాజీనామా చేస్తున్నారని ,అందుకే కాంగ్రెస్ పార్టీలోకి జాయిన్ అయ్యారు అనేది టాక్, ఈ విషయంపై తనకు అత్యంత సన్నితంగా ఉన్న ముఖ్యమంత్రి వద్ద చర్చలు జరిగాయని, దానికోసం రంగం సిద్ధమవుతున్నట్టు పబ్లిక్ టాక్ భారీగా వినిపిస్తుంది. ఏనుగు రవీందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చినా రెబల్గా కచ్చితంగా ఆయన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి కచ్చితంగా గెలుపొందుతారు అనేది భారీగా చర్చలు వినిపిస్తుంద గతంలో టిఆర్ఎస్ పాలనలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా ఆయన కుమారులు కొంతమంది కార్యకర్తలు చేసిన ఆగడాలకు సపోర్ట్ చేయడం వల్ల ఎంతోమంది బలై రోడ్డున పడిన పరిస్థితులు ఉ న్నాయని, ఎప్పుడైతే టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం రాకపోవడం జరిగిందో అప్పుడు అలాంటి వారు పోచారం శ్రీనివాస్ రెడ్డికి వీడి ఇతర పార్టీలోకి చేరడం అదేవిధంగా ఏనుగు రవీందర్ రెడ్డి వైపు వెళ్లడం వల్ల వారి రంగు రూపు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన కుమారులకు తెలిసిందని టాక్ భారీగా వినిపిస్తుం ది. అనవసరంగా అలాంటి వారి మాటలు విని ఎంతోమంది నష్టపోవ డం జరిగింది అనేది వారి అనవస రపు మాటలు విని ఎంతోమందిపై వేటు వేసామని దీనిపై సమీక్ష చేసుకున్నట్టు చర్చలు వినిపిస్తు న్నాయి, ఏది ఏమైనా ఇది ఒక గుణపాఠంగా భావించి భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకో వాలని పూర్వా పరిస్థితులు బాన్సువాడ నియోజక వర్గంలో రాబట్టుకునేందుకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తో పాటు ఆయనకుమారులు భారీగా కసరతులు చేస్తున్నట్టు చర్చ జరుగుతుందిమంచి మెసేజ్ ను వారు గ్రహించినట్టు చర్చలు భారీగా వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆయన కుమారులు మంచి పనులు, మెరుగైన సేవలు బాన్సువాడ నియోజకవర్గం లో ప్రజలకు అందించినప్పటికీ కొంతమంది కింది స్థాయిలో వారి మాటలు వినడం వల్ల చివరికి వారు ఉన్న పార్టీని వీడి ఇతర పార్టీలకు వెళ్లడంతో అసలైన రంగు రూపం వారికి తెలుసొచ్చిందని, దీనివల్ల ఎలాం టి నష్టపోవడం జరిగిందో వారికి అర్థమైందని సమాచారం. వారు మంచి పనులుచేసినప్పటికీ ఇలాంటి వారివల్ల వారికి కొంతవరకు చెడ్డ పేరు వచ్చిందని ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి తో పాటు వారి కుమారులు గ్రహించినట్టు ఓ టాక్ భారీగా వినిపి స్తున్నాయి. ఏది ఏమైనా త్వరలో బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు రాబోతున్నాయి అనేది చర్చ జోరుగా వినిపిస్తుంది. పోచారం భాస్కర్ రెడ్డిని కచ్చితంగా ఎలక్షన్ల లలో నిలబెట్టి ఎమ్మెల్యేగాగెలిపించి ఎమ్మెల్యే హోదాలో చూడాలని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి కంకణం కట్టుకున్నట్టు చర్చలు భారీగా వినిపిస్తున్నాయి.

## వీరభద్రంకు ఉప ముఖ్యమంత్రి పరామర్శ.



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగులవంచ గ్రామ మాజీ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం ఇటీవల కాలంలో బ్రెయిన్ ఆపరేషన్ సందర్భంగా నాగులవంచ గ్రామంలో తెలంగాణ డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పరామర్శించి యోగక్షేమాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వల దుర్గాప్రసాద్ ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు,కాంగ్రెస్ నాయకులు కిలారి మనోహర్,ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షుడు లింగం రాంబాబు, బందెల నాగర్జున, నర్సిం చెట్టి చలమయ్య, కాసాని బాల కుమార్ గౌడ్, ఆలస్యం బసవయ్య, నారగాని శ్రీనివాసరావు, ముత్తినేని వెంకటేశ్వర్లు ,అంబటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు . ఈ సందర్భంగా వీరభద్రం భార్య వసంత, కుమారుడు రోహిత్ ను పరామర్శించినారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క గారిని మర్యాదపూర్వకంగా కలవడానికి వచ్చిన మండల కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛమును అందచేశారు.

## సీతంపేటలో క్యాలెండర్ ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



సీతంపేట గ్రామంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఖమ్మం జిల్లా మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టివిక్రమార్కా, మల్లు నందిని విక్రమార్క ఫొటోస్ తో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆళ్ల రవీందర్ ,మాజీ ఎంపీటీసీ నారపోగు యాకోబు ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేగ్గళం పాండురంగ చారి ,సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు చేబ్రోలు అనసూర్యమ్మ,శాఖ అధ్యక్షులు కొత్తపల్లి బసవయ్య,మండల బీసీ సెల్ ఉపాధ్యక్షులు కంచర్ల సైదులు, ఇందిరమ్మ కమిటీ మెంబెర్ కాంపటి వెంకటేశ్వర్లు, సారిక బాబు, హుస్సేన్, చంద్రకాని రాంబాబు,మేడ రాంప్రసాద్, బూర బ్రహ్మం, బూర రామారావు, నారపోగు అశోక్, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి అందరిది గ్రూప్ చేయూత

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



మండల కేంద్రంలోని నాగులవంచ గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన శేట్టిపోగుయేసు గత కొంత కాలంగా అనారోగ్యం బారిన పడి నిరాదరణకు గురి కావడం తో ఇట్టి విషయం గ్రూప్ సభ్యుల దృష్టికి రాగా ఆకలి అందరిదీ గ్రూప్ ఆధ్వర్యంలో గ్రూప్ సభ్యులు అంతా కలిసి సుమారు 3 నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను,బట్టలు, దుప్పట్లను అందిం చడం జరిగింది. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులు గ్రూప్ యొక్క ఆవశ్యకతను తెలిపారు. ఎదుట వారి ఆకలి తీర్చాలనుకునే వారెవరినయిననూ మా ఈ గ్రూప్ లోకి మనస్ఫూర్తిగా స్వాగతించడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని గ్రూప్ సభ్యులు తెలిపారు. గ్రూప్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలకు గాను కాలనీ వాసులు హర్షించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## మంజీరా పరివాహక ప్రాంతంలో కత్తులు దూసిన పందెం కోళ్ళు...

### జోరుగా చేతులు మారిన లక్షల రూపాయలు..

### లోకల్ పోలీసుల మేనేజ్‌తో పందెం నిర్వహణ...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మంజీరా పరివాహక ప్రాంతంలో కోడిపందా లు జోరుగా సాగాయి ఆంధ్ర సెటిలర్లు ఉన్న ప్రాంతంలోని వారు భోగి పండుగ మొదలు కొని కనుమ వరకు కోడి పందాలు నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తుంది. పోలీసు శాఖ ఎన్ని హెచ్చరికలు చేసిన, అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించిన కోళ్ల పందాలు మాత్రం ఆగలేదు. బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి, పోతంగల్ ,ఉమ్మడి మండలాల్లో సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందాలు జోరుగా జరిగాయి. పోతంగల్ మంజీరా శివారు ప్రాంతంలోని హంగార్గా శివారు పలుచోట్ల కొంతమంది కోడి పందాలు నిర్వహించారు. ఈ కోడిపందాల ఆటల నిర్వహణలో అధికార పార్టీ నాయకులతోపాటు పోలీస్ శాఖలోని కొంతమంది అధికారుల అండదండలతో జోరుగా కొనసాగినట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. వారి అండదండలతో కోడిపందాలు జోరుగా నిర్వహించినట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ నోట, ఈ నోట, ఈ విషయం బయటికి పొక్కడంతో జిల్లా ఇన్చార్జి సిపి నిఘా వర్గాలతో విచారణకు ఆదేశించినట్లు సమాచారం.

## సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాలకు భద్రత



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామాలకు భద్రత లభిస్తుందని సదాశివనగర్ ఎస్సై రంజిత్ అన్నారు. బుధవారం సీసీ కెమెరాల ఏర్పాటు కోసం మోడేగాం గ్రామస్తులతో గ్రామంలో సమావేశం నిర్వహించారు. గ్రామస్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎస్ఐ సమక్షంలో 50 వేల రూపాయలు టెక్నీషియన్ కు అందజేశారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు కలిసికట్టుగా ముందుకు రావాలని సూచించారు

## పోచారంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సంక్రాతి పండగ పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామంలో గ్రామస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. యువజన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి కుమార్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించగా 5జట్లు పాల్గొన్నాయి. పోటిల్లో గెలుపొందిన జట్టుకు 2222, రన్నరప్ జట్టుకు 1111లను గ్రామానికి చెందిన యువకులు జక్కు రాజ్ కుమార్, విజయ్ చందర్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్ నిరడి రవికుమార్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కు చిట్టిబాబు,సుంకరి సుదర్శన్, గోవింద్ రెడ్డి,ఎల్ఐసి గంగాధర్,నవీన్,బెజ్జంకి కొమురయ్య, గ్రామకమిటీ కోశాధికారి కట్టలక్ష్మయ్య, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంజన్ కుమార్, ప్రమోద్ రెడ్డి,కోలా పవన్ కుమార్, కట్టసాయిలు, యూత్ కాంగ్రెస్ పోచారం కాంగ్రెస్ నాయకులు కుమార్, భాజన్నోళ అనిల్,సన్నీ, భువన్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి రైతు భరోసా సర్వే...

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని గ్రామాలలో రైతు భరోసా సర్వేని గురువారం నుంచి చేపడుతున్నట్లు తహసీల్దార్ విట్ఠల్ తెలిపారు. ఎనిమిది మందిగల బృందం గ్రామాలలో సర్వే చేపడతారని తెలిపారు. వ్యవసాయ శాఖ , రెవెన్యూ శాఖ సిబ్బంది కలిసి సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా అమలు చేయడానికి వీలుగా భూముల వివరాలను సేకరిస్తారని తెలిపారు. సాగు భూములు, సేద్యంకు పనికి రాని భూముల వివరాలు సేకరిస్తారని అన్నారు. 21 నుంచి 26 వరకు మండల కమిటీలు పర్యటించి రైతు భరోసా అందజేస్తారని వివరించారు.

## మానవతా సదన్‌లో రోటరీ క్లబ్ సంక్రాంతి సంబరాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో డిచ్పల్లిలో గల మానవతా సదన్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు బీరెల్లి విజయ రావు ఆధ్వర్యంలో మానవత సదన్ లో ఉన్న విద్యార్థులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పతంగులు, నువ్వుల లడ్డులు, పల్లీల లడ్డులను అందజేశారు. ఈ కార్యక్రమానికి కార్యనిర్వాహన అధికారిగా, దాతగా ప్రముఖ వ్యాపారవేత్త రోటరీ క్లబ్ సీనియర్ సభ్యుడు గోపాల్ సోనీ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పండుగ వేళ చిన్నారులతో పండుగ జరుపుకోవడం చాలా ఆనందాన్నిస్తుందని అన్నారు. విద్యార్థులందరూ కలిసిమెలిసి పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కార్యదర్శి గంగారెడ్డి, దర్శన్ సింగ్ సోకి, బిరెల్లి నరసింగ్ రావు, శ్రీనివాసరావు, శ్రీరాం సోని, జుగల్ సోనీ, బాబురావు, కేర్ టేకర్ రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటను నెరవేర్చిన ప్రధాని నరేంద్ర మోడీకి పాదాభివందనాలు





### నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గత ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నిజామాబాదుకు పసుపు బోర్డును కేటాయించడం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోడీకి పాదాభివందనాలు తెలుపుతున్నానని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా మంగళవారం పసుపు బోర్డును ప్రారంభిస్తూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని నిఖిల్ సాయి హోటల్ లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ఢిల్లీ నుంచి వర్చువల్ గా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని లక్షలాది మంది రైతుల కల నేరవేర్చిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. నిజామాబాద్ లో పసుపు బోర్డు ఏర్పాటు చేయడంతో ఎంతోమందికి ఉపాధి లభిస్తుందన్నారు. అంతేకాకుండా వాణిజ్యపరంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశాలు ఉంటాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దీనికి సహకరించిన కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా జిల్లా కేంద్రం లోని నిర్వహించిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగా రెడ్డి, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ, ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులాచారి, స్పైసెస్ బోర్డు సెక్రటరీ పి. హేమలత, మినిస్టర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ జాయింట్ సెక్రెటరీకేసాంగ్ యాంగ్జోమ్ షెర్పా తదితరులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (16-01-2025)MAD_times of varha main (13-2).qxd 1/16/2025 6:45 AM Page 5



# రేవంత్ వరెస్ట్ పాలనలో అరెస్టుల పర్వం

- హామీల అమలుపై ప్రశ్నిస్తే అక్రమ నిర్బంధాలు
- పోలీస్ స్టేషన్లా...? కాంగ్రెస్ కార్యాలయాలా..?
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల బలుపు తగ్గిస్తాం
- కాంగ్రెస్‌కు కొమ్ము గాస్తున్న పోలీసుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నాం
- అరెస్టయిన బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలి
- లేకుంటే జిల్లా వ్యాప్త ఆందోళన
- మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, జీవన్ రెడ్డి వార్నింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



హోం మంత్రిత్వశాఖను కూడా నిర్వ హిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వరెస్ట్ పాలనలో ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారి అరెస్టుల పర్వం కొనసాగుతోందని బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్య క్షుడు, ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ఆరోపిం చారు. ఇచ్చిన ఎన్నికల హామీల అమలుపై ప్రశ్నిస్తే అక్రమ నిర్బంధాలా..? అని ఆయన మీడియాతో మాట్లాడుతూ మండిపడ్డారు. పోలీస్ స్టేషన్లా లేక కాంగ్రెస్ కార్యాలయాలా? లేక కాంగ్రెస్, బీజేపీల భజన మందిరాలా..? అని ఆయన నిలదీశారు. అక్కడ మోడీది ఈడీ పాలన, ఇక్కడ రేవంత్ ది ఏసీబీ, జేసీబీ పాలన అని, కాంగ్రెస్, బీజేపీలు ప్రజాకంటకం, ప్రాణసంకటంగా మారాయన్నారు. బీఆర్ఎస్ పై కాంగ్రెస్, బీజేపీలువిషం కక్కుతున్నాయని జీవన్ రెడ్డి మండిపడ్డారు. ఇదేనా మోడీ సుపరిపాలన..? ఇదేనా రేవంత్ రెడ్డి ప్రజా పాలన..? అని ఆయన ధ్వజ మెత్తారు. ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వైఫల్యం పై ఆగ్రహం.. ఇకపోతే ఆర్మూర్ బీజేపీ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఇచ్చిన ఎన్నికల హామీలలో ప్రధానమైన తొమ్మిది హామీలు ఏడాది గడిచినా ఒక్కటి కూడా అమలు చేయలేదని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవు తోందన్నారు. రాకేష్ రెడ్డి నిర్వాకంపై రచ్చబండ దగ్గర, టీ దుకాణాల వద్ద ప్రజలు చర్చించుకుంటున్నారని జీవన్ రెడ్డి తెలిపారు. ఈ నేపథ్యంలో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి హామీల అమలును ప్రశ్నిస్తూ ఆయన నియోజక వర్గానికి రావద్దని పోస్టర్లు వేశారని పేర్కొన్నారు. ఈ పోస్టర్లతో ఎలాంటి సంబంధం లేకపోయినా నందిపేట్ పోలీసులు బీఆర్ఎస్ నాయకులైన రాము, విజయ్ లతో పాటు జిల్లా వ్యాప్తంగా పలువురు తమ పార్టీ కార్యాకర్తలను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆయన వెల్లడించారు. ఈ అక్రమ అరెస్టుల గురించి కమిషనర్ ఆఫ్ పోలీసు సింధు శర్మ దృష్టికి తెచ్చి నిరసన వ్యక్తం చేశామని ఆయన తెలిపారు. డీసీపీ బస్వారెడ్డి కాంగ్రెస్ పార్టీ నేత ముఖ్యంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కనుసన్నల్లో పని చేస్తున్నారని జీవన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ కొమ్ము గాస్తున్న పోలీసుల పేర్లు పింక్ బుక్ లో ఎక్కిస్తున్నాం అని సూచనలు చేశారు. వచ్చేది నూటికి నూరు శాతం కేసీఆర్ ప్రభుత్వమేనని,అందరి లెక్కలు వడ్డీతో సహా చెల్లిస్తాం అన్నారు. పోలీసుల తీరు మారకుంటే60లక్షల గులాబీ సైన్యం తిరగ బడుతుందన్నారు.కాంగ్రెస్, బీజేపీ కలుపు మొక్కలు పీకిపారేస్తాం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల బలుపు తగ్గిస్తాం అని ఆయన హెచ్చరిం చారు. అరెస్టయిన బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని జీవన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.

## ఘనంగా జన్మదిన వేడుక



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

చింతకాని మండల కేంద్రంలో చింతకాని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వనం చిన్నప్ప జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలోజిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, కాంగ్రెస్ నాయకులు బందెల నాగార్జున, మండల ఎస్సీ సెల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు చాట్ల చంద్రం, మండల ఎస్సీ సెల్ ట్రెజరర్ చిర్రా సుబ్బయ్య, మండల ఎస్సీ సెల్ కార్యదర్శి తడికమళ్ళ రమేష్, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గంటెల కిరణ్, మండల మైనార్టీ నాయకులు ఎస్ కే పాషా, మైనార్టీ సీనియర్ నాయకులు ఎస్ కే కాసిం, ఎస్ కే సుభాని, నెల్లూరి కోటి, జగన్నాథపురం మైనార్టీ అధ్యక్షులు ఎస్కే సైదా, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి.

### సబ్ ఇన్‌స్పెక్టర్ నాగుల మేర



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక శ్రమను అందిస్తుందని చింతకాని సబ్ ఇన్‌స్పెక్టర్ నాగుల మేర తెలిపారు .ఆయన మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో జరిగిన ఉభయ జిల్లాల కబడ్డీ పోటీలను ప్రారంభిస్తూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని హుందాగా స్వీకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బహుమతుల డోనర్లు, మేనేజ్మెంట్ డోనర్లు ,గ్రామ పెద్దలు , వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు. నిర్వాహకులు ఎటువంటి ఇబ్బందులేకుండా చక్కటి ఏర్పాటును ఏర్పాట్లను చేసినారు.

## తెలంగాణకు ప్రధాని మోదీ సంక్రాంతి కానుక

### పసుపు బోర్డును ఏర్పాటు చేయడం రైతులకు శుభ పరిణామం

### సూర్యాపేట డిస్టిక్ కౌన్సిలర్ కత్తుల నరేష్



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తెలంగాణ రాష్ట్రం లోని నిజామాబాద్ లో కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేస్తుండటం పై బిజెపి సూర్యాపేట డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ గారు హర్షం వ్యక్తం చేసారు. ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ అందించిన సంక్రాంతి కానుక అని తెలిపారు. రేపటి నుండి పసుపు బోర్డు నిజామాబాద్ కేంద్రం గా కార్యకలాపాలు ప్రారంభించనుందని,ప్రధాని మోదీ ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటూ దీన్ని ఏర్పాటు చేస్తున్నారని,ఎంపీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు ఏర్పాటు కు ఎంతో కృషి చేసారని ఆయన అన్నారు.

## లాంగ్ లీవ్‌లోకి ఎడపల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎడపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై వంశీకృష్ణ రెడ్డి లాంగ్ లీవ్ పెట్టి వెళ్లినట్లు పోలీస్ స్టేషన్ సిబ్బంది తెలిపారు.గత మూడు రోజుల నుంచి ఆయన విధులకు హాజరు కాలేదు. ఎస్సై వంశీకృష్ణారెడ్డికి వెన్నుముక అనారోగ్య కారణాల తో నెల రోజుల పాటు సెలవులపై వెళ్తున్నట్లు జిల్లా స్థాయి పోలీస్ ఉన్నతాధికారులకు తెలిపినట్లు సమాచారం.

## పిఎం నరేంద్రమోడీ చిత్రాటానికి పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



పిఎం నరేంద్రమోడీ చిత్రపటానికి, మాక్లూర్ మండల బీజేపీ నాయకులు మాక్లూర్ కేంద్రం శుభాస్ కూడలిలో పాలాభిషేక చేశారు. కేంద్రప్రభుత్వం నిజామాబాద్ జిల్లాకు పశుపుబోర్డు ప్రకటించి ప్రారంభోంచడంతో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షురాలు మాదారి మమత మాట్లాడుతూ ఎంపీ ధర్మపురి అరవింద్ ఎన్నికల్లో ఇచ్చిన మాటప్రకారం పట్టుబట్టి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి, నిజామాబాద్ జిల్లా రైతులకు సంక్రాంతి కానుకగా పశుపుబోర్డ్ తెచ్చారన్నారు. రైతులపక్షాన పోరాడేది, ఇచ్చిన మాట నిలబెట్టుకొనేది ఒక బీజేపీ పార్టీ మాత్రమే అని అన్నారు. పశుపుబోర్డ్ చైర్మెన్‌గా, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డిని మోదీప్రభుత్వం నియమించడం శుభసూచకమని అన్నారు కార్యక్రమంలో వీరితోపాటు జిల్లా బీజేపీ కార్యదర్శి గంగోని సంతోష్, కన్వనర్ అనిల్ కుమార్ కులకర్ణి, మండల నాయకులు ముప్పెడ గంగారెడ్డి రమేష్ నాయక్, మాదరి రాజేశ్వర్ ,నర్సింగ్ రావు, రాజశేఖర్, రవి యాదవ్, విజయ్ రావు, అశోక్ చౌహన్, సత్యనారాయణ, విజయ్,స్టికాంత్, శ్రావణ్, నరేందర్, ఒడ్డెన్న, సురేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల పరిషత్‌లో కోఆర్డినేషన్ సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల పరిషత్‌లో జిల్లా పంచాయతీ అధికారి, మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యం లో మండల కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న నాలుగు అంశములపై చర్చించినారు. వివిధ శాఖల అధికారుల సమన్వయంతో పారదర్శకంగా లబ్ధిదారుని ఎంపిక చేయాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన జరపాలని సమావేశం నిర్ణయించింది .కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి , వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్భంగా వడ్డేపల్లిలో వృద్ధులకు కబడ్డీ పోటీలు...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

సంక్రాంతి పండగ సందర్భంగా ఎడపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన యువకులు గడ్డం శ్రీనివాస్, శ్రీధర్, కత్తుల శంకర్, సరిదాస్ ల ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఇందులో 50 ఏండ్లు పైబడ్డ వృద్ధులు మాత్రమే పాల్గొనాలని నిబంధనలు పెట్టారు. ఈపోటిల్లో గ్రామానికి చెందిన పలువురు వృద్ధులు చురుకుగా పాల్గొన్నారు.వృద్ధ రైతులను గ్రూపులుగా విభజించి ఆట ఆడించారు. ఇందులో గెలుపొందిన వారికీ రైతు కండువాలతో సన్మానించి అభినందించారు.




## 'నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో సత్యం శ్రీరంగంని శాలువాతో సత్కరించి, వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం చేతుల మీదుగా ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, ఏ, బి బ్లాక్ మహిళా అధ్యక్షురాళ్లు రమాదేవి, సంధ్య, రాష్ట్ర మహిళా నాయకురాలు జ్యోతి, డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, తమ్మినేని ప్రవీణ్, మల్లికార్జున్ యాదవ్, డివిజన్‌ల మహిళా అధ్యక్షురాళ్లు జోజమ్మ, మారుతీ, కృష్ణవేణి, భారతమ్మ, జ్యోతి, బండి సుధ, ఏఎంసి వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, ఫణి కుమార్, అరుణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రమేష్, బాల కిషన్, కుమార్ యాదవ్, షేన్ షా, శంకర్ నాయక్, నరేష్ ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు కలికోట బాలరాజ్, జిబిన్, పవన్, రంగ స్వామి, సాయి గౌడ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## దేవస్థానం నూతన కమిటీ ప్రమానాస్వీకార కార్యక్రమం..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లిలోని ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి (కొత్త శివాలయం వివేక్ నగర్ ) దేవస్థానం, నూతన కమిటీ ప్రమానాస్వీకారం కార్యక్రమం జరుగును కావున పార్టీలకు అతీతంగా ప్రతిఒక్కరు పాల్గొనవలసినదిగా మనవి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా.సత్యంశ్రీరంగం, పాల్గొంటున్నారు. ఆహ్వానించువారు: కొత్త శివాలయం నూతన కమిటీ. కావున కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా మనవి..

### మకర సంక్రాంతి వేడుకలులో భాగంగా.

## అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



మకర సంక్రాంతి వేడుకలను పురస్కరించుకుని పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరు మండలం మైప గ్రామంలో స్థానిక క్షత్రియ సంఘం ప్రతినిధులతో కలిసి స్వర్గీయ అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన, కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు..

TIMES OF VARTHA (16-01-2025)MAD_times of varha main (13-2).qxd 1/16/2025 6:45 AM Page 6




### భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ

# పాలకవర్గం ప్రమాణ స్వీకారం ఎప్పుడు?

- చైర్మన్‌గా కలకుంట్ల బాబురావు, వైస్ చైర్మన్‌గా బైసు రాజేష్
- సభ్యులుగా 12 మందిని నియమిస్తూ ప్రభుత్వం అక్టోబర్ 10న 2024న ఉత్తర్వులు
- గ్రంథాలయ పరిషత్ చైర్మన్ నియామాక ఉత్తర్వుల జారీ మరుసటి రెండు రోజుల్లోనే ప్రమాణస్వీకారోత్సవం
- మూడు నెలలైనా ప్రమాణ స్వీకారోత్సవాన్ని మరచిన వ్యవసాయ శాఖ





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నామినేట్ పదవులు భర్తీకి శ్రీకారం చుట్టింది. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన నియోజకవర్గంలోని నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం ఇచ్చారు. ఇందులో భాగంగా భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ రాజుల కోసం జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన ఓటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతంశెట్టి వెంకటేశ్వర్లు మున్సిపల్ చైర్మన్గా నియమించడంలో అమ్మమ్మ అనిల్ కుమార్ రెడ్డి వ్యూహం ఫలించింది. ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గాలను ప్రభుత్వం నియమిస్తూ తేదీ 10 అక్టోబర్ 2024న ఉత్తర్వులు నెంబర్ 770 తేది 10-10-2024న జారీ చేసింది. భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఎస్సీ మహిళగా రిజర్వ్ చేయబడటంతో రాజకీయ విశ్లేషకుల అంచనాలను తలకిందులు చేస్తూ చైర్మన్ గా భువనగిరి మండలం బోల్లెపల్లి గ్రామానికి చెందిన కల కుంట్ల రేఖ బాబురావును, వైస్ చైర్మన్ గా బైసు రాజేష్ తో పాటు మరో 12 మంది సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు గా కొలిచేలిమి శ్యం, తాడూరి నరసింహ, బానోతు దేవి సింగ్, మడ్డి అంజిరెడ్డి, రేణిగుంట లాలయ, చిన్నం శ్రీనివాస్, పిట్టల రంజిత్, కుక్క దానయ్య, ధీరవత్ శీను, దేశెట్టి చంద్రశేఖర్, పొద్దటూరి ప్రశాంత్, రంగా కిష్టయ్యలను పాలకవర్గం సభ్యులుగా నియమించిన విషయం తెలిసిందే. వీరితోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా మార్కెట్ కమిటీ అధికారి, అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ, భువనగిరి మున్సిపల్ చైర్మన్, మార్కెట్ కమిటీ సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు గతంలో జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతిష్టాత్మకంగా భువనగిరి ఎమ్మెల్యే కలకుంట్ల రేఖ బాబురావు చైర్మన్ గా, బొమ్మలరామారం మండలానికి చెం దిన బైసు రాజేష్ వైస్ చైర్మన్‌తో పాటు 12 మంది పాలకవర్గం సభ్యులు నియమితులై సుమారు మూడున్నర నెలలు గడుస్తున్న అధికారికంగా ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించ కపోవడం ఆశ్చర్య చకితులావుతున్నారు. ఇప్పటికైనా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చొరవతో నియమితులైన వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గంతో అంగరంగ వైభవంగా ప్రమాణస్వీకారోత్సవాన్ని నిర్వహించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే దేవుడు కట్ర్యాల మల్లన్న

### కట్ర్యాల మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

వర్ధన్నపేట,15జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

కోరిన కోర్కెలు తీర్చే దేవుడు కొంగు బంగారం కట్ర్యాల శ్రీ మల్లిఖార్జున స్వామి అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి మలగోని మల్లన్న బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ హాజరై మల్లన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు డప్పు చప్పుల్లతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మాజీ సర్పంచ్ గుజ్జ సంపత్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి, ఆత్మ మాజీ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు, సీనియర్ నాయకులు సిలువేరు కుమారస్వామి, అర్షనపల్లి ప్రతాప్ రావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## మహారాష్ట్ర నుంచి జోరుగా కలప ఇటుక భట్టి లకు తరలింపు...

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఏండ్ల నుంచి మహారాష్ట్రలోని దేగ్లూర్ మండల్ భారాలి, రుద్రూర్ మండలం సులేమాన్ ఫారం గ్రామానికి చెందిన ఒకరు మొత్తం నాలుగు నుంచి ఆపై మహారాష్ట్ర నుంచి విలువైన కలప ఉమ్మడి మండలంతో పాటు ఉమ్మడి జిల్లాల్లో కలప సరఫరా అతిపెద్ద మొత్తంలో కలప తర్లుతుంటే చెక్పోస్టులు ఉన్నా మామూళ్లకే పరిమితం చర్యలు శూన్యం మహారాష్ట్ర నుంచి పొతంగల్ చెక్పోస్టు మీదుగా వివిధ గ్రామాల్లో ఉన్న ఇటుక బట్టీలకు కలప భారీగా తరలింపు ఏలాంటి అనుమతులు లేకుండానే భారీగా తరలింపువీరికి ఇక్కడ ఉన్న రాజకీయనాయకుల అండ దండలు పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి ఏది ఏమైనప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి కల్ప ఇటుక బట్టీలకు తరలించే విషయంలో పకడ్బందీ చర్యలు చేపట్టాలని ప్రజలుకోరుతున్నారు.

## నెంబర్ ప్లేట్స్ లేని 30 వాహనాలు, 10 సౌండ్ పొల్యూషన్ వాహనాలు సీజ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

వాహనాల తనిఖీలు స్పెషల్ డ్రైవ్ లో భాగంగా నిజామాబాద్ ట్రాఫిక్ పోలీసులు నగరంలోని నంబర్ ప్లేట్లు లేని వాహనాలను, అదేవిధంగా ధ్వని కాలుష్యం సృష్టిస్తున్న వాహనాలను సీజ్ చేశారు. ఇందులో భాగంగా ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ చంద్ర మోహన్, రహ్మాతుల్లా, సిబ్బంది నెంబర్ ప్లేట్ లేని 30 వాహనాలను, 10 అనధికార సైలెన్సర్ వల్ల శబ్ద కాలుష్యం చేస్తున్న మోటర్ సైకిల్ లను సీజ్ చేసి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం నెంబర్ ప్లేట్, సౌండ్ పొల్యూషన్ వెహికల్స్ పైన జరిమానా విధించి కొత్త నెంబర్ ప్లేట్స్, కంపెనీ సైలెన్సర్ వేయించిన తరువాత ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన రైడర్స్ కి అవగాహన కల్పించారు. అదేవిధంగా నెంబర్ ప్లేట్స్ లేకుండా, శబ్ద కాలుష్యం చేస్తూ వాహనములు నడిపించవద్దని అవగాహన కల్పించారు. లేని పక్షంలో చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా సంక్రాతి వేడుకలు

### కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు..

### ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన కార్పొరేటర్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు , తెలుగు రాష్ట్రాల ప్రజలకి సంక్రాంతి పండుగ, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా తన స్వగృహము నందు పాలు పొంగించి సంక్రాతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చని తోరణాలు రంగురంగుల రంగవల్లులు బసవన్నల ఆటపాటలు సంక్రాంతి పండుగ రాష్ట్ర ప్రజల జీవితాలలో సరికొత్త కాంతి నింపాలని అన్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆనందోత్సవాలతో జరుపుకోవాలని కోరారు.

## సంక్రాంతి క్రీడా సంబరాలు...!

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి




మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలో సంక్రాంతి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని గంగాభవాని ట్రాక్టర్ యూనియన్ వారి ఆర్థిక సహాయంతో సంక్రాంతి ఆటల పోటీలను ఘనంగా నిర్వహించారు. చిన్నగూడూరు గ్రామ యువకులు, పిఈటి ఉపాధ్యాయులు జక్కి నాగేష్ ఆధ్వర్యంలో కబడ్డీ,వాలీబాల్,షటిల్,ముగ్గుల పోటీలను నిర్వహించారు.రామాలయం వద్ద షటిల్, ముగ్గుల పోటీలు నిర్వహించగా మహిళలు పోటీలు పడి రంగురంగుల ముగ్గులు వేశారు.జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని క్రీడలను తిలకించారు.పాటలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు జక్కి నాగేష్ మాట్లాడుతూ క్రీడల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికి యువకుల తరఫున అభినందనలు తెలిపారు.



## ఇంటి ముందర పార్క్ చేసిన బైక్ దగ్ధం

### పండుగ రోజున పెద్ద మల్లారెడ్డి లో ఘటన



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూరు మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇంటి ముందర పార్క్ చేసిన బైక్ ని దుండగులు దహనం చేశారు. మంటల వ్యాప్తికి పెంకుటిల్లు కూడా స్వల్పంగా దగ్ధమైంది. పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన ముదాంబాలరాజ్ వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు .రోజులాగే తన ఇంటి ముందు బైకును పార్క్ చేసి తన ఇంట్లోకి వెళ్ళాడు తెల్లవారితే సంక్రాంతి పండుగ కావడంతో కుటుంబ సభ్యులు కలిసి భోజనం చేసిన తర్వాత అంత కలిసి నిద్రపోయారు. గుర్తుతెలియని దుండగులు బైకు నిప్పు పెట్టడంతో మంటలు భారీగా వ్యాపించడంతో పెంకుటిల్లు కి కూడా నిప్పు అంటుకుంది. ఈ విషయాన్ని గమనించి చుట్టుపక్కల వారు పరిగెత్తుకుంటూ వచ్చి బాలరాజు కుటుంబానికి చెప్పారు. వారు వచ్చి చూడగా బైక్ పూర్తిగా దగ్ధమైంది. దాంతో బాధితుడు మంగళవారం మధ్యాహ్నం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

## కబడ్డీ పోటీల్లో విజేతలకు నగదు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-భిక్కనూర్



బిక్కనూర్ మండల కేంద్రంలోని స్థానిక శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్వహించిన సంక్రాంతి రైజింగ్ స్టార్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా సమాచార హక్కు రక్షణ చట్టం జిల్లా ప్రతినిధి గంగుల రవీందర్, రమేష్, నర్సింలు, వేణు, ఫైనల్ మ్యాచ్లో గెలుపొందిన భిక్కనూర్ విన్నర్ కప్ కి రూ.5000లు, రన్నర్ కప్ కి రూ.3000లు గంగుల రవీందర్ అందజేశారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ టీం సభ్యులు, క్రీడాకారులు పట్టడం ప్రజలు పాల్గొన్నారు.

## నేడు కామ్రేడ్ యానాల వీరారెడ్డి 34వ వర్ధంతి సభను జయప్రదంచేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



ఉద్యమ కెరటం కామ్రేడ్ యానాల వీరారెడ్డి 34వ వర్ధంతి సందర్భంగా వర్ధమానుకోట గ్రామంలో రేపు జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి. ఏఐకేఎంస్ జిల్లా కార్యదర్శి బొడ్డు శంకర్, పిడిఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలే బోయిన కిరణ్ మాట్లాడతూ కామ్రేడ్ యానాల వీరారెడ్డి వర్ధమానుకోట గ్రామంలో యానాల చంద్రమ్మ - జోగిరెడ్డిల మధ్య తరగతి కుటుంబం లో జన్మించి చిన్న తనం నుండే విప్లవ రాజకీయ లకు ఆకర్షితుడై పిడిఎస్‌యూ విద్యార్థి సంఘంలో పనిచేస్తూ పార్టీ నిర్ణయం కొరకు నల్లగొండ ప్రాంతంలో చదువుకుంటూ పిడిఎస్ యూలో పనిచేస్తూ పిడిఎస్సి రాష్ట్ర కమిటీ సభ్యుడిగా నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తూ విద్యార్థుల సమస్యల కోసం నిరంతరం పోరాడాడు. దేవరకొండ,నల్లగొండ ప్రాంతాలలో విద్యార్థుల సమస్యలతో పాటు కూలి రేట్ల కోసం, పాలేరుల జీతాల పెంపు కోసం, సారా కాంట్రాక్టర్లకు వ్యతిరేకంగా పోరాడాడు. అనతికాలంలోనే ఆ ప్రాంత ప్రజల అభిమానం పొందాడు. పేద కుటుంబాలకు, కార్మికులకు ఇండ్లు పంపిణి చేశాడు, దేవరకొండ, నల్గొండ ప్రాంతం కాకుండా మహబూబనగర్, రంగారెడ్డి జిల్లాల సరిహద్దు గ్రామాలలో ఉద్యమన్ని విస్తరించాడన్నారు. దేవరకొండలో 1990 డిసెంబర్ 25న వేలాది మందితో సభ నిర్వహించి, దాని కొనసాగింపుగా 1991 జనవరి 3 న నల్గొండ జిల్లా కేంద్రంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభకు జనాన్ని సమీకరించే పనిలో బైక్ పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో అమర్ రక్తం చెందాడు. పిడిత ప్రజల విముక్తి కోసం తన తుది శ్వాస వరకు పోరాడి అమరుడు అయిన కా,, వీరారెడ్డి ఆశయ సాధన కోసం పోరాడుదాం అని అన్నారు. రేపు వర్ధమానుకోట లో జరిగే సభకి ముఖ్య వక్తలు సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి అవునూరి మదన్న, అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కోటేశ్వరరావు, న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందారి డేవిడ్ కుమార్, PYL రాష్ట్ర అధ్యక్షులు ఇందూరు సాగర్ లు పాల్గొని ప్రసంగిస్తారు కావున పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి , వీరారెడ్డి అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలనీ అన్నారు.లిఈ కార్యక్రమంలో ఏఐకేఎంస్ జిల్లా నాయకులు జాజుల సామెలు, గంట పెద్ద మల్లయ్య, గంట మల్లయ్య, దడిపెల్లి వెంకట్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## భద్రత ప్రతి వ్యక్తి బాధ్యత.. : ఎసై ఐలయ్య

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం

జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని జిల్లా ఎస్పీ, ఆదేశాల మేరకు నాగారం మండల కేంద్రం సూర్యాపేట జనగామ జాతీయ రహదారి 365 బి పై ఎస్సై ఐలయ్య ఆధ్వర్యంలో మంగళవారం, వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారులకు సూచనలిస్తూ భద్రత ప్రతి వ్యక్తి బాధ్యత అన్నారు. హెల్మెట్,లైసెన్స్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు.మద్యం తాగి డ్రైవ్ చేయొద్దని, సెల్ఫోన్ వాడొద్దని,సీట్ బెల్ట్ ధరించాలని,వేగంగా నడపొద్దని,రోడ్ల పైన వాహనాలను నిలుపొద్దని చెప్పారు. వాహదారులు ,వాహన పత్రాలను లైసెన్స్ ను కలిగి ఉండాలన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
16-01-2025
7

## సావిత్రమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ క్రీడలు ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాతృమూర్తి గుంటకండ్ల సామిత్రమ్మ జ్ఞాపకార్ధంగా సావిత్రమ్మ (ఎస్)ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం నాగారం మండల కేంద్రంలో ని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామస్థాయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడానివాహకులు మాట్లాడుతూ కబడ్డీ వాలీబాల్ క్రికెట్ మొదటి బహుమతి రూ.5000 రెండవ బహుమతి రూ.3000 మూడవ బహుమతి రూ2000, రింగ్ బాల్ స్కిప్పింగ్ మొదటి బహుమతి రూ.2000 రెండవ బహుమతి రూ.1500ల నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు. ఈ క్రీడలను నేటి నుండి రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండగాని అంబయ్య ఎలుక సైదులు ఆనంతుల సత్తయ్య చిప్పలపల్లి సోమయ్య చిప్పలపెల్లి రాములు చిప్పలపెల్లి చిరంజీవి కూరం వెంకన్న కన్నెబోయిన భద్రయ్య కత్తుల వెంకన్న దేవరకొండ మురళి వంగూరి అంజయ్య చిప్పలపెల్లి ఎల్లయ్య చిప్పలపెల్లి పండు తదితరులు పాల్గొన్నారు.

## కట్ర్యాల మలగోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాతర నిర్వహణకు ఏర్పాట్లు
- స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

వర్ధన్నపేట,15జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:



కట్ర్యాల మలగోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలో నిర్వహించిన ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం మలగోని మల్లికార్జున స్వామివారి బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిధిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, పాలక వర్గ సభ్యులు డప్పు చప్పుళ్ల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం ఒగ్గు పూజరుల సమక్షంలో భోగి,సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేకు స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏళ్ల తరబడి కట్ర్యాల మల్లన్న ఆలయం అభివృద్ధికి నోచుకోలేదని వచ్చే జాతరలోగా ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని, ఎల్లమ్మ గుడిని మరింతగా విస్తరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిదంగా జాతరకు వచ్చే భక్తులకు, మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్నాన ఘట్టాలు ఏర్పాటు చేస్తామన్నారు. మిగిలి ఉన్న కొంతమేర సీసీ రోడ్డు నిర్మాణ పనులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఎమ్మెల్యే కండువా కప్పి సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కట్ట వెంకటయ్య, వర్ధన్నపేట ఏఎంసి చైర్మన్ నరుకుడు వెంకటయ్య, గ్రామ ప్రత్యేక అధికారి తహసీల్దార్ విజయ్ సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ర మాలతి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, కట్ర్యాల గ్రామ పార్టీ అధ్యక్షుడు సతీష్ గౌడ్, ఓబీసీ విభాగం జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, తీగల సునీత గౌడ్, శ్రీపాద సతీష్, అక్బర్, గుజ్జ రవీందర్ రెడ్డి, నాంపల్లి రవీందర్, మడత ప్రశాంత్, ఖరీం, రహీమ్, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దూడల మల్లన్న ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలి

గోపనపల్లి దూడ మల్లయ్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

పర్వతగిరి,15జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:





గోపనపల్లి దూడల మల్లన్న ఆశీస్సులు వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలపై ఉండాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కోరారు. పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామంలోని ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం శ్రీ దూడల మల్లయ్య స్వామివారిని భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. తొలుత ఆలయ అర్చకులు, డప్పు చప్పులు, మంగళ వాయిద్యాలు, కళాకారులచే ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు, పాలకవర్గ సభ్యులు స్వామివారి శేష వస్త్రాలను అందజేసి, సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బెల్లం రాధిక రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున, మండల, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి



కట్ర్యాల మలగోని మల్లన్నను దర్శించుకున్న ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు దంపతులు



వర్ధన్నపేట,15జనవరి,టైమ్స్ ఆఫ్ వార్త:

మల్లిఖార్జున స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కోరారు. బుధవారం వర్ధన్నపేట మండలం కట్ర్యాల గ్రామంలోని ప్రతిష్టాత్మకమైన శ్రీమల్లిఖార్జున స్వామి మలగోని మల్లన్న జాతర సందర్భంగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావు దంపతులు ఆలయానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికి ఒగ్గు పూజరుల సమక్షంలో పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వరంగల్ జిల్లా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మల్లన్న దేవున్ని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ర్యాల దేవస్థాన కమిటీ చైర్మన్ కట్ట వెంకటయ్య, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం వరంగల్ జిల్లా కార్యదర్శి గజ్జెల సదయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దేవస్థాన కమిటీ కోశాధికారి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాంపెల్లి రవీందర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షుడు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఎండీ అక్బర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు తీగల సునీత, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్యా మల్లు నాయక్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ తాటికాయల కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, చేవల్ల పిచ్చమ్మ బొందయ్య, బుర్ర సురేందర్, ఎండీ కరీం పాషా, దుపెల్లి రమేష్, మునిగాల మల్లేష్, గండు మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి లెక్కలు తేల్చండి..

(మొదటి పేజీ తరువాయి)..

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రధాన కార్యదర్శి వి.శేషాద్రి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్, నీటి పారుదల శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా తదితరులు పాల్గొన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టడంపై కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోపాటు గోదావరి, కష్ణానది యాజమాన్య బోర్డులకు తెలంగాణ తరఫున అభ్యంతరాలు తెలుపుతూ లేఖలు రాయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం రెండు రాష్ట్రాల్లో ఏ రాష్ట్రమైనా ఏ నదిపైనైనా ప్రాజెక్టు నిర్మించాలంటే జీఆర్ఎంబీ, కేఆర్ఎంబీలతో పాటు పొరుగు రాష్ట్రానికి సమాచారం ఇవ్వాలనే విషయాన్ని లేఖల్లో ప్రస్తావించాలని సీఎం సూచించారు.పోలవరం ప్రాజెక్టుతోపాటు భద్రాచలం ముంపు విషయమై హైదరాబాద్ ఐఐటీతో అధ్యయనం చేయించే అంశాన్ని నిర్దేశిత సమయంలో పూర్తి చేయించాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమ్మక్క సారక్క బ్యారేజీ, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు అనుమతులు సాధించే ప్రక్రియను వేగవంతం చేయాలని సీఎం సూచించారు.

## ఫార్ములా ఈ-రేస్ కేసులో కేటీఆర్ యూ టర్న్

(మొదటి పేజీ తరువాయి)..

'హెచ్ ఎండీఏ పొరపాట్లు, అక్రమాలను గుర్తించింది. ఆర్థిక శాఖ అనుమతి లేకుండా రూ. 54 కోట్ల చెల్లింపులు చేసి నిబంధనలను ఉల్లంఘించారని కంప్లైంట్ చేసింది. ఆ నిబంధలకు కేటీఆర్ ఎలా బాధ్యుడు. డబ్బులు చెల్లించిన హెచ్ఎండీఏ, అందుకున్న కారు రేసింగ్ సంస్థలను నిందితులుగా చేర్చలేదు.' అని కోర్టు దృష్టికి తెచ్చారు. ప్రతిపక్ష నాయకుడైన కేటీఆర్‌ను కేసుతో సంబంధం లేని సెక్షన్లలో ఇరికిస్తున్నారని ఆరోపించారు. లీడర్ ఆఫ్ అపోజిషన్‌ను అరెస్ట్ చేయాలని, ఇబ్బంది పెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని ఆరోపించారు. అందువల్లే తాము కోర్టుకు వచ్చామన్నారు. పీసీ యాక్ట్ ప్రకారం చరణ్ సింగ్‌పై దాఖలైన కేసులో ఆచీతూచి వ్యవహరించి, ఎఫ్ఐఆర్ ఫైల్ చేయాలని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను ఉటంకించారు. ఇందుకు రోహిత్గి బదులిస్తూ%ఋ% ఈ కేసు వ్యవహారంలో గవర్నర్ అనుమతి తీసుకున్నామని తెలిపారు. గవర్నర్ అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే అనుమతి ఇచ్చారని కోర్టుకు నివేదించారు. మధ్యలో జస్టిస్ బేలా ఎం త్రివేది స్పందిస్తూ%ఋ% ఈ ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేసేందుకు చరణ్ సింగ్ కేసును ఉదాహరణగా తీసుకోలేమని స్పష్టం చేశారు. ఫారిన్ కరెన్సీ చెల్లింపుల నిబంధనలు పాటించలేదని, ఆర్బీఐ అనుమతి పొందలేదన్న ఆరోపణలు కాసేపు నిజమే అని ఒప్పుకున్నా%ఋ% ఇవన్నీ పీసీ యాక్ట్ 13(1)(ఏ) కిందకు రావన్నారు. అలాంటప్పుడు అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఎలా దర్యాప్తు చేస్తుందని పిటిషనర్ తరపు న్యాయవాది వాదించారు. మధ్యలో రోహిత్గి జోక్యం చేసుకొని%ఋ% 'రేసులు పెట్టారు. చట్టాలను ఉల్లంఘిం చారు. ఇష్టం ఉన్నవారికి చెల్లింపులు చేశారు.' అని కోర్టు దృష్టికి తెచ్చారు. చట్టాలు, నిబంధనలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ఇందులో అవినీతి ఉందా? లేదా? అన్నది తేలాలంటే దర్యాప్తు జరగాలన్నారు. ఈ స్టేజ్‌లో దర్యాప్తును అడ్డుకోవద్దని రోహిత్గి ధర్మాసనాన్ని కోరారు. తమకున్న స్వేచ్ఛ ప్రకారం ఈ స్టేజ్‌లో తమ పిటిషన్‌ను ఉపసంహరిం చుకునేందుకు అవకాశం ఇవ్వాలని పిటిషనర్ తరపున న్యాయవాది సుందరం కోర్టును అభ్యర్థించారు. ఈ కేసులో హైకోర్టు తమకు కొన్ని మార్గదర్శకాలు ఇచ్చిందన్నారు. అయితే ఈ విజ్ఞప్తిపై ప్రభుత్వ తరఫు అడ్వొకేట్ ముకుల్ రోహిత్గి తీవ్ర అభ్యంతరం తెలిపారు. చట్ట ప్రకారం తగిన ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా ఇరువైపు వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం పిటిషన్‌ను వెనక్కి తీసుకునేందుకు అనుమతిస్తూనే, ఈ వ్యాజ్యాన్ని కొట్టివేస్తున్నట్టు వెల్లడించింది.

## హైకోర్టు సిజెగా సుజయ్ పాల్

### హైకోర్టుకు మరో నలుగురు కొత్త న్యాయమూర్తులు

### సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు ఎపికి ఇద్దరు

హైదరాబాద్: తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సుజయ్‌పాల్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. హైకోర్టు సీనియర్ న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ సుజయ్‌పాల్‌కు సిజెగా బాధ్యతలు అప్పగిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే బాంబే హైకోర్టు సిజెగా బదిలీ అయ్యారు. 1964 జూన్ 21న జన్మించిన జస్టిస్ సుజయ్‌పాల్ బీకాం, ఎంఏ, ఎల్ఎల్‌బీ పూర్తిచేసి 1990లో మధ్యప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకున్నారు. పలు బ్యాంకులు, మానవ హక్కుల కమిషన్, బోర్డులకు సేవలు అందించిన ఆయన 2011 మే 27న మధ్యప్రదేశ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా 2014 ఏప్రిల్ 14న శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసుతో 2024 మార్చి 21న తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తిగా బదిలీ అయ్యారు. తాజాగా ఆయన హైకోర్టు సిజెగా నియమితులయ్యారు.

### నలుగురు కొత్త న్యాయమూర్తులు

కాగా తెలంగాణ హైకోర్టుకు మరో నలుగురు కొత్త న్యాయమూర్తులు నియామకం కానున్నారు. వీరిలో జస్టిస్ రేణుక, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ తిరుమల దేవి, జస్టిస్ మధుసూదన్‌రావు ఉన్నారు. వీరి నలుగురి పేర్లను సుప్రీంకోర్ట్ కొలీజియం కేంద్రానికి సిఫారసు చేసింది. ఎపి హైకోర్టుకు హరిహరనాథ శర్మ, యడవల్లి లక్ష్మణరావు పేర్లు సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. జ్యుడీషియల్ ఆఫీసర్ల కోటాలో మొత్తంగా ఈ ఆరుగురి పేర్లను తెలంగాణ, ఎపి హైకోర్టులకు కొలీజియం సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది.

## ముగియనున్న మున్సిపల్ పాలకవర్గ పదవీ కాలం

(మొదటి పేజీ తరువాయి)..




అనంతరం ప్రజలకు వారు అందించిన సేవలు, అభివృద్ధిని ప్రశ్నించేందుకు సిద్ధ మవుతున్నారు. అంతేగాక ఆయా వార్డుల ప్రజల ప్రయోజ నాలు సమకూర్చేందుకు వారు మున్సిపల్ అధికారులతో కలిసి కృషి చేశారా లేదా అన్న విషయం పై ప్రజల్లో స్పష్టత ఉంది. మున్సిపాలిటీల పరిధిలోని ప్రజల నుండి ఆదాయపు పన్ను, భవన నిర్మాణాల కోసం మంజూరు చేసే అనుమతుల ద్వారా, ఇతరేతర ఆదాయ మార్గాల ద్వారా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా మంజూరయ్యే నిదులతో ఆయా వార్డుల ప్రజల ఆకాంక్షల మేరకు అభివృద్ధి పనులు చేసేందుకు కౌన్సిలర్ కృషి చేశారా లేక వారి స్వార్ధ స్వప్రయోజనాలు కోసం కృషి చేశారా లాభపేక్ష కోసం కృషి చేశారా అన్న విషయాలపై వార్డు ప్రజలు చర్చించుకోవడం విశేషం. కల్పించుకున్నారు. అంతేగాక వారు ప్రాతినిధ్యం వహించే వార్డుల అభివృద్ధి కోసం సొంతగా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేసి మున్సిపల్ కమిషనర్ కు అందజేశారా కేవలం ఐదు సంవత్సరాల అధికార దర్పాన్ని వినియోగించుకుని మాజీలవుతున్నారా అన్న విషయాలపై భారీగా చర్చలు జరుపుకోవడం విశేషం. అంతేగాక వారు ప్రాతినిధ్యం వహించే వార్డులలో సక్రమంగా నీటి సరఫరా జరుగు తుందా లేదా? అంతేకాక వార్డుల సామాజిక ఆర్థిక అభివృద్ధి కోసం మున్సిపల్ అధికారులులతో కలిసి ప్రాణాలికలను సిద్ధం చేసి వాటి అమలుకై కౌన్సిలర్లు కృషి చేశారా లేదా కమిషన్ లే పరమావధిగా కొనసాగారా. ప్రజల ఆరోగ్య సంరక్షణ బహిరంగ ప్రదేశాలలో పారిశుధ్య పనులు సమర్ధవంతంగా నిర్వహించడం మురికి కాలువలు, డ్రైనేజీలు, లీకేజీలు నియంత్రణ వంటి పనులను పై దృష్టి సాధించారా లేదా దృష్టి సారిస్తే మున్సిపల్ అధికారుల అధి కారులతో సమన్వయం పరుస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి ఏ మేరకు చేశారన్న వాటిపై ప్రజలు చర్చించుకుం టున్నారు. అంతేగాక పట్టణంలోని ఆయా వార్డులలో ముమ్మరంగా చోటు చేసుకుంటున్న అక్రమ నిర్మాణాలు, రోడ్ల ఆక్రమణల నివారించేందుకు మున్సిపల్ కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఎప్పుడైనా సమీక్ష సమావేశాలు నిర్వహించి చర్యలు చేపట్టిన దాఖలాలపై ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతేగాక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్, సిబ్బంది మున్సిపాలిటీ చెందిన ఫైల్స్ లతో పాటు కార్యాలయంలో భద్రపరిచాల్సిన రికార్డులు ముటేషన్ ఫైంళ్ళు, వారివారి పరిధిలో చేపట్టే లేఔట్లకు సంబంధించిన ఫైళ్ళ అనుమతులు ఇచ్చే ముందు ఆయా అవార్డుల కౌన్సిలర్లతో మున్సిపల్ కమిషనర్ గాని కార్యాలయాల సంబంధిత అధికారులు చర్చించి ప్రభుత్వ భూములను పరిరక్షించారా అన్న విషయాలపై కూడా ప్రజలు చర్చించుకుంటున్నారు. అంతేగాక మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ పట్టణ అభివృద్ధి కోసం చేసిన తీర్మానాలను సంబంధిత అధికారులు అమలు చేస్తున్నారా లేదా అన్న విషయాలపై కౌన్సిలర్లు సంబంధిత అధికారులతో చర్చించి ముందస్తు భావన నిర్మాణ అనుమతులు, ప్రభుత్వానికి చెల్లిచాల్సిన నిధులు అనుమతులపై ఆరా తీసినారా లేక వారి సుప్రజనాలు చూసుకున్నారా అన్న విషయంపై చర్చించుకోవడం విశేషం.. ఏది ఏమైనా ఆయా మున్సిపాలిటీల కౌన్సిలర్లుగా ఎన్నికైన వారు వారి ఆర్థిక లాభాపేక్షకోసం చేసిన కృషి, వారు ప్రాతినిధ్యం వహించే వార్డుల అభివృద్ధికి పాటుపడినట్లు ప్రజల భావిస్తే మళ్లీ వారు బరిలో ఉంటే ఫలితాలు ఏ విధంగా ఉంటాయో వేచి చూడాల్సిందే..